www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
30.06.2024
సంపుటి:2 సంచిక:257

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక




## మెట్రో నగరాల్లో లగ్జరీ ఇండ్లే హాట్ కేక్

..మిగతా 3 లో




# సఫారీలు సఫా

**టీ20 ప్రపంచకప్ లో విజయం.. ముగిసిన 11 ఏండ్ల పోరాటం**

**ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా విరాట్ కోహ్లీ**

"ఐసీసీ ట్రోఫీ కోసం 11 ఏళ్లుగా కొనసాగుతున్న నిరీక్షణకు టీమిండియా తెరదించింది. బార్బడోస్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్ మ్యాచ్‌లో 7పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో 11 ఏళ్లుగా ట్రోఫీ కోసం చేస్తున్న పోరాటాన్ని ముగించింది. కోట్లాది మంది భారతీయులను ఆనందంలో ముంచెత్తింది. ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో విజయం తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ, చివరి ఓవర్‌లో విజయం అందించిన హార్దిక్ పాండ్యా తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. బ్యాట్‌తో విజయంలో కీలక పాత్ర పోషించిన విరాట్ కోహ్లీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 12 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో క్వింటన్ డికాక్ (39), ట్రిస్టన్ స్టబ్స్ (31) జట్టును ఆదుకున్నారు. దీంతో దక్షిణాఫ్రికా లక్ష్యం దిశగా సాగింది. స్టబ్స్ ఔట్ అయ్యేటప్పటికి దక్షిణాఫ్రికా స్కోరు 8.5 ఓవర్లలో 70/3గా ఉంది. ఈ సమయంలో భారత్ పోటీలోకి వచ్చింది. కానీ సరిగ్గా ఇప్పుడే క్రీజులోకి వచ్చిన హెన్రిచ్ క్లాసెన్ విధ్వంసం సృష్టించాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ముఖ్యంగా అక్షర్ పటేల్ వేసిన 15 ఓవర్లో 2 సిక్సులు, 2 ఫోర్లు బాది 24 పరుగులు రాబట్టాడు. ఈ క్రమంలోనే 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.
దీంతో సమీకరణం 30 బంతుల్లో 30 పరుగులుగా మారిపోయింది. 16 ఓవర్ వేసిన బుమ్రా 4 పరుగులు మాత్రమే ఇచ్చాడు. 17 ఓవర్ తొలి బంతికే హెన్రిచ్ క్లాసెన్‌ను ఔట్ చేసిన హార్దిక్ పాండ్యా ఇండియాకు బిగ్ రిలీఫ్ ఇచ్చాడు. 27 బంతుల్లో 52 పరుగులు చేసిన అనంతరం క్లాసెన్ ఔట్ అయ్యాడు. ఆ ఓవర్‌లో పాండ్యా నాలుగు పరుగులు మాత్రమే ఇచ్చాడు. అనంతరం 18వ ఓవర్ వేసిన బుమ్రా 2 పరుగులు ఇచ్చి మార్కో జాన్సెన్‌ను ఔట్ చేశాడు. దక్షిణాఫ్రికా విజయ సమీకరణం

..మిగతా 2 లో



## ఓరుగల్లు అదిరిపోవాలి

**అభివృద్ధిలో హైదరాబాద్ తో పోటీ పడాలి**

- పూర్తి సహాయసహకారాలు అందజేస్తాం
- టెక్స్ టైల్ పార్క్ కోసం భూములిచ్చోనోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు
- డంపింగ్ పనులకు శాశ్వత పరిష్కారం చూపిద్దాం
- సీఎం రేవంత్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటిస్తున్నారు. హెలికాప్టర్‌లో గీసుకొండ మండలం శాయంపేటకు చేరుకున్న రేవంత్ రెడ్డికి మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణ పురోగతిని పరిశీలించారు. పార్క్ నిర్మాణం ఎక్కడి దాకా వచ్చిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనుల పై మంత్రులు, అధికారులకు సూచనలు చేశారు.
వనమహోత్సవంలో భాగంగా మెగా టెక్స్‌టైల్ పార్కు ఆవరణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అధికారులు మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సమావేశంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. టెక్స్‌టైల్ పార్క్ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. టెక్స్‌టైల్ పార్క్ కోసం భూములు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించేందుకు కృషి చేస్తామన్నారు. టెక్స్‌టైల్ పార్కు సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపడుతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

**గ్రేటర్ వరంగల్ అభివృద్ధి పనులపై సమీక్ష**
కలెక్టరేట్ లో ప్లాంటేషన్‌తో పాటు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తామన్నారు.. తర్వాత గ్రేటర్ వరంగల్ అభివృద్ధి పనులపై హనుమకొండ కలెక్టరేట్ లో ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులకు సీఎం

..మిగతా 2 లో



## తమ్ముడూ నీవు పోయి అప్పుడే యాడాదైందా?

- అస్సలు నమ్మలేకపోతున్నాం
- మా గుండెల్లో చిరకాలం నిలిచిపోతావు
- సాయిచంద్ ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
చిరకాలం మా గుండెల్లో నిలిచిపోయే తమ్ముడు సాయిచంద్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ గాయకుడు, మాజీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలోవారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు కేటీఆర్. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సాయిచంద్ మరణించి ఏడాది అవుతుందంటే ఎవరం నమ్మలేకపోతున్నాం. తన మాటతో, పాటతో అద్భుతమైన వాగ్దాటితో తెలంగాణ

..మిగతా 2 లో



## అమ్మాయి కోసం.. దారుణహత్య

- బీరుసీసాలతో కొట్టి చంపి .. రైలు ప్రమాదంగా చిత్రీకరణ
- నిందితులంతా 20 ఏండ్ల లోపు విద్యార్థులే..
- నార్సింగిలో ఇంజినీర్ పట్టపగలే మర్డర్
- రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతలు

..మిగతా 2 లో

## అంతా లెక్క ప్రకారమే

- విద్యుత్ కొనుగోళ్లల్లో ఏ అవినీతి జరగలేదు
- చంద్రబాబు తెలంగాణను ఆగం చేయాలని చూసిండు
- అన్ని రాష్ట్రాల్లాగానే తెలంగాణ కూడా విద్యుత్ కొనుగోలు చేసింది
- మేం కొన్నది 3.90 పైసలకే..
- విద్యుత్ కమిషన్ కు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి లేఖ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
ప్రత్యేక రాష్ట్ర అనంతరం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఛత్తీస్‌గఢ్‌తో అప్పటి ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుందని మాజీ విద్యుత్‌శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌కు ఆయన శనివారం లేఖ రాశారు. కమిషన్ చైర్మన్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి మీడియా సమావేశం పెట్టి లీకులు ఇవ్వడంపై అభ్యంతరం చెప్పానన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి రూ.3.90 విద్యుత్ కొన్నామన్నారు. ఆ సమయంలో ప్రభుత్వ రంగ సంస్థల నుంచి విద్యుత్‌ను రూ. 17 కొంటున్న పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో విద్యుత్ విషయంలో ఇరుకున పెట్టాలని



..మిగతా 2 లో



## మొన్న ఢిల్లీ.. నిన్న రాజ్‌కోట్ ఎయిర్‌పోర్ట్

- కూలిన టెర్మినల్ పైకప్పు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**రాజ్‌కోట్ ఎయిర్‌పోర్ట్‌లో ని ఓ టెర్మినల్ పైకప్పు శనివారం ఉదయం కూలిపోయింది. ప్రస్తుతం గుజరాత్‌లో భారీ వర్షాలు కురుస్తున్నారు. దీంతో ఈదురు గాలులకు ప్రయాణికుల పికప్, డ్రాప్ పాయింట్ వద్ద ఉన్న టెర్మినల్ పైఉన్న పందిరి ఒక్కసారిగా కూలిపోయింది. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. కాగా, గుజరాత్‌లోనూ భారీ

..మిగతా 2 లో



## రాష్ట్రంలో నాలుగురోజులు వర్షాలు

తెలంగాణలో మరో నాలుగురోజులు వర్షా లు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదివారం నుంచి బుధవారం వరకు బలమైన, స్థిరమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కామారెడ్డి జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన ఆవర్తనం ప్రభావంతో ఉత్తర ఒడిశా తీరం వద్ద వాయువ్య బంగాళాఖతంలో అల్పపీడనం ఏర్పడిందని.. ఇది సముద్ర మట్టానికి 5.8 కిలో మీటర్ల ఎత్తులో ఏర్పడిందని వాతావరణ కేంద్రం పేర్కొంది - విశాలభారతి,స్టేట్ బ్యూరో

## శీనన్న.. ఇకలేరు

**ధర్మపురి శ్రీనివాస్ కన్నుమూత**

- గుండెపోటుతో మృతి
- కొంతకాలంగా అనారోగ్యం
- ఉమ్మడి ఏపీకి పీసీసీ చీఫ్ గా సేవలు
- రాష్ట్రంలో బీసీ నేతగా గుర్తింపు
- కొంతకాలం కేసీఆర్ వెంట..
- తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి..
- అనారోగ్యంతో రాజకీయాలకు దూరం





**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ, మాజీ మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మాజీ చీఫ్ డీ శ్రీనివాస్ శనివారం కన్నుమూశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఉదయం మూడు గంటలకు తుది శ్వాస విడిచారు. చాలా కాలంగా వయసు సంబంధిత అనారోగ్యంతో ధర్మపురి శ్రీనివాస్ బాధపడుతున్నారు. ఈ ఉదయం సడెన్‌గా గుండెపోటు వచ్చి చనిపోయారు. నిజామాబాద్‌లో 27 సెప్టెంబర్ 1948న జన్మించిన డీ శ్రీనివాస్... డీఎస్ రాష్ట్ర రాజకీయాలను శాసించారు. సామాన్య కార్యకర్తగా మొదలైన ఆయన రాజకీయ ప్రస్తానం ఎంపీ స్థాయి వరకు వెళ్లారు. 1989లో తొలిసారి నిజామాబాద్ నుంచి పోటీ చేశారు. అక్కడి నుంచి ఎదురన్నదే లేకుండా సాగింది డీఎస్ రాజకీయ

..మిగతా 2 లో




# సఫారీలు సఫా

మొదటిపేజీ తరువాయి

2 ఓవర్లలో 20 పరుగులుగా మారింది. చివరి రెండు ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్ చేసి.. దక్షిణాఫ్రికాను 169/8కి కట్టడి చేసింది. 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. అంతకుమందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 176/7 పరుగులు చేసింది. అయితే రోహిత్ శర్మ (9), రిషభ్ పంత్ (0), సూర్యకుమార్ యాదవ్ (3)లు స్వల్ప స్కోరుకే ఔట్ అయ్యారు. దీంతో 34 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. అక్షర్ పటేల్‌తో కలిసి జట్టును ఆదుకున్నాడు. ఫలితంగా ఓ దశలో 13.2 ఓవర్లలో 106/3తో నిలిచింది. చివరకు నిర్ణీత 20 ఓవర్లలో 176/7 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ 59 బంతుల్లో 76 పరుగులు, అక్షర్ పటేల్ 31 బంతుల్లో 47 రన్స్, శివమ్ దూబే 16 బంతుల్లో 27 రన్స్ చేశారు.

# శీనన్న.. ఇకలేరు

మొదటిపేజీ తరువాయి



ప్రభంజనం. 2004, 2009లో పీసీసీ చీఫ్‌గా ఉన్న డీఎస్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించారు. అప్పట్లో టీఆర్ఎస్‌తో పొత్తు కుదర్చడంలో ప్రధానంగా చర్చలు జరిపిందే ఈయనే.

1989, 1999, 2004లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. మొదట రూరల్ డెవలప్మెంట్, ఐ అండ్ పీఆర్ మంత్రిగా పని చేశారు. పీసీసీగా ఉన్నప్పుడు 2004 కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2004లో ఉన్నత విద్య, అర్బన్ లాండ్ సీలింగ్ మంత్రిగా సేవలు చేశారు. ఆంధ్రప్రదేశ్ విడిపోయి తెలంగాణ ఏర్పాటు కావడంతో 2015 నుంచి డీఎస్ కేసీఆర్‌తో నడిచారు. 2023లో మళ్లీ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి సొంత గూడు కాంగ్రెస్‌లోకి వచ్చేశారు. అప్పటి నుంచి రాజకీయాల్లో యాక్టివ్‌గా లేకపోయినా అడిగితే సలహాలు ఇచ్చేవాళ్లు. ఆయన కాంగ్రెస్‌లో చేరేసరికి ఆరోగ్యం బాగా క్షీణించిపోయింది. డీ శ్రీనివాస్ ఫ్యామిలీ మొత్తం రాజకీయాల్లో ఉంది. అయితే వేర్వేరు పార్టీల్లో ఉన్నారు. డీఎస్‌కు ఇద్దరు కుమారుల్లో ఒకరు కాంగ్రెస్‌లో ఉంటే ఇంకొకరు బీజేపీలో ఉన్నారు. డీఎస్ చిన్న కొడుకు ధర్మపురి అరవింద్ బీజేపీలో కీలక నేతగా ఉన్నారు. ప్రస్తుతం నిజామాబాద్ ఎంగా కూడా ఉన్నారు. పెద్ద కుమారుడు సంజయ్ కాంగ్రెస్‌తో ట్రావెల్ అవుతున్నారు. ఆయన గతంలో నిజామాబాద్ మేయర్‌గా సేవలు అందించారు.

**కాంగ్రెస్ వీరవిధేయుడు**

డీఎస్ అంటే కాంగ్రెస్‌లో ఢిల్లీ పెద్దలు కూడా గుర్తుపడతారు. పార్టీ విధేయుడిగా గుర్తింపు తెచ్చుకున్న డీఎస్ అనివార్య కారణాలతో పార్టీని వీడాల్సి వచ్చింది. 2015లో ఎమ్మెల్సీ ఇవ్వలేదని కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్లో చేరారు. అక్కడ 20162022 వరకు రాజ్యసభ సభ్యుడు అయ్యారు. అనంతరం అక్కడ కూడా కేసీఆర్‌తో పొసగకపోవడంతో మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. ఏ పార్టీతో తన రాజకీయా ప్రస్థానం ప్రారంభమైందో ఆ పార్టీలోనే తుది శ్వాస విడిచారు.



## కొండగట్టు అంజన్నకు మొక్కులు చెల్లించుకున్న పవన్ కల్యాణ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కొండగట్టు అంజన్నను ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దర్శించుకున్నారు. హైదరాబాద్ నుంచి ఆర్కిటెక్ట్ ఆనంద్ సాయితో కలిసి ఆలయానికి బయల్దేరిన పవన్‌కల్యాణ్‌కు షామీర్‌పేట, తుర్కపల్లి, సిద్దిపేటలో అభిమానులు బ్రహ్మరథం పట్టారు. సిద్దిపేటలో ఏపీ ఉపముఖ్యమంత్రికి అభిమానులు గజమాలతో సత్కరించారు. ఏపీ ఎన్నికల్లో విజయభేరి మోగించడంపై హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. అభిమానులు పవన్ కల్యాణ్‌ను చూడటానికి అధిక సంఖ్యలో వచ్చారు.

అభిమానులు, పార్టీ శ్రేణుల నీరాజనాల మధ్య కొండగట్టుకు చేరుకున్న పవన్ కల్యాణ్‌కు ఆలయ ఈవో చంద్రశేఖర్, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయంలో పవన్ ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సభ్యుల పేర్లతో అర్చన చేయించారు. మొక్కులు చెల్లించుకుని అంజన్న సేవలో తరించారు. అనంతరం ఆలయ ఈవో చంద్రశేఖర్ పవన్ కళ్యాణ్‌ను కలిసి కొండపై అంజన్న భక్తుల వసతి కోసం తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు మంజూరు చేయించాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. చిరంజీవి అనే వ్యాపారి పవన్‌కు 9 కిలోల ఇత్తడి ప్రతిమను అందజేశారు. అభిమానులు పవన్ చిత్రపటాలు, జనసేన జెండాలతో సీఎం సీఎం అంటూ నినాదాలతో హోరెత్తించారు.

# మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ కన్నుమూత

- కాలేయ సంబంధమైన వ్యాధితో మృతి
- పలువురు ప్రముఖుల సంతాపం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



ఆదిలాబాద్ మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ కన్నుమూశారు. శుక్రవారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆస్పత్రికి తరలించారు. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్కు తీసుకువస్తుండగా ఆయన తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆయన భౌతికకాయం ఇచ్చోడ నుంచి అంబులెన్స్‌లో ఉట్నూరుకు తరలించారు. ఆయన స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో ఆదివారం అంత్యక్రియలు జరగనున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జడ్పీ ఛైర్మన్, ఎంపీగా రాథోడ్ రమేశ్ గతంలో పనిచేశారు. తెలుగుదేశం పార్టీలో పొలిట్ బ్యూరో సభ్యుడిగా కూడా వ్యవహరించారు. 2009 లో టీడీపీ తరపున ఆదిలాబాద్ ఎంపీగా గెలిచిన రమేశ్ రాథోడ్, తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్లో చేరారు. అనంతరం కాంగ్రెస్లో చేరి ఆ పార్టీ తరపున ఎంపీగా పోటీచేసి ఓటమి చెందారు. తర్వాత బీజేపీలో చేరి మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో ఆదిలాబాద్ ఎంపీ టిక్కెట్ కోసం యత్నించగా, చివిరి నిమిషంలో బీజేపీ అధిష్ఠానం బీఆర్ఎస్ నుంచి వచ్చిన గోడం నగేశ్కు ఇచ్చింది. అయినప్పటికీ ప్రజల్లోనే ఉంటూ ప్రజల మనిషిగా పేరొందిన రాథోడ్ రమేశ్ చివరికి కాలేయ సంబంధమైన వ్యాధితో పోరాడలేక తుది శ్వాస వదలటం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓ క్రియ శీలక నాయకుడిని కోల్పోయినట్లయింది.

# అమ్మాయి కోసం.. దారుణహత్య

- బీరుసీసాలతో కొట్టి చంపి .. రైలు ప్రమాదంగా చిత్రీకరణ
- నిందితులంతా 20 ఏండ్ల లోపు విద్యార్థులే..
- నార్సింగిలో ఇంజినీర్ పట్టపగలే మర్డర్
- రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



అమ్మాయితో ప్రేమ విషయంలో ఏర్పడిన వివాదం ఓ విద్యార్థి నిండు ప్రాణాన్ని బలిగొంది. తాను ప్రేమించిన అమ్మాయితో సన్నిహితంగా ఉండడాన్ని జీర్ణించుకోలేని ఓ విద్యార్థి తన స్నేహితులతో కలిసి.. మరో స్నేహితుడిని దారుణంగా హతమార్చాడు. అనంతరం మృతదేహాన్ని రైలు పట్టాలపై పడేసి ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నించాడు. అయితే, మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదుతో విచారించిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులంతా 20 ఏళ్ల లోపు వారే కావడంతో కోర్టు ఆదేశాలతో వారిని జువైనల్ హోమ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్పల్లి అల్లాపూర్‌కు చెందిన అహ్మద్, అన్వరీ బేగం కుమారుడు డానీష్ (17) యూసుఫ్‌గూడలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. ఇదే కళాశాలలో చదువుతోన్న ఓ రౌడీ షీటర్ కుమారుడు, మరికొంత మందితో అతనికి స్నేహం ఉంది. అయితే, తనతో బంధుత్వం ఉన్న యువతితో డానీష్ చనువుగా ఉండడాన్ని గమనించిన రౌడీషీటర్ కుమారుడు జీర్ణించుకోలేకపోయాడు. ఆ అమ్మాయిని తాను పెళ్లి చేసుకోవాలనుకుంటున్నానని.. నువ్వెందుకు తిరుగుతున్నావంటూ పలుమార్లు డానీష్‌తో గొడవ పడ్డాడు.

**బీరు సీసాలతో దాడి**

ఈ నెల 22న ఇంటి నుంచి బయటకు వెళ్లిన డానీష్ ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. మరుసటి రోజు బోరబండ రైల్వే స్టేషన్ సమీపంలోని రైలు పట్టాలపై ఛిద్రమైన స్థితిలో డానీష్ మృతదేహం లభ్యమైంది. తమ కుమారుణ్ని ఎవరో హత్య చేశారనే అనుమానంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించిన అల్లాపూర్ పోలీసులు.. నిందితులను అరెస్ట్ చేశారు. డానీష్‌ను అడ్డు తొలగించుకునేందుకు రౌడీషీటర్ కుమారుడు తన మిత్రులతో కలిసి కుట్ర పన్నినట్లు పోలీస్ విచారణలో వెల్లడైంది. ఫోన్ చేసి ప్లాన్ ప్రకారం డానీష్‌ను తమ వద్దకు రప్పించుకున్నట్లు పోలీసులు తెలిపారు. డానీష్ వచ్చాక రౌడీషీటర్ కుమారుడు, అతని మిత్రులు కొంతసేపు గంజాయి తాగి.. అతనిపై ముందే సిద్ధంగా ఉంచుకున్న ఖాళీ బీరు సీసాలతో దాడి చేశారు. అప్పటికీ డానీష్ చనిపోకపోవడంతో గొంతు నులిమి ప్రాణాలు తీసినట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. అనంతరం మృతదేహాన్ని ఎవరికీ అనుమానం రాకుండా రైలు పట్టాలపై పడేసి ప్రమాదంగా చిత్రీకరించేందుకు నిందితులు యత్నించారని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలంలో ఆధారాలు, సెల్ సిగ్నల్స్ ఆధారంగా పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. వీరిని కోర్టులో హాజరుపరిచిన అనంతరం.. న్యాయస్థానం ఆదేశాలతో జువైనల్ హోమ్‌కు తరలించారు.

**మరో హత్య**

అటు, నార్సింగిలోనూ శనివారం మిట్ట మధ్యాహ్నం ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. హైదరాబాద్‌కు చెందిన ఇంజినీర్ ఇజాయత్ అలీ 20 రోజుల క్రితమే దుబాయ్ నుంచి నగరానికి వచ్చాడు. శనివారం కారులో ఇద్దరు యువకులతో పాటు ఓ మహిళ వచ్చి అతన్ని తీసుకెళ్లి గొంతు కోసి హతమార్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలంలో మృతదేహాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు, చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్‌కు సమీపంలో పేట్ మెట్రో స్టేషన్ దగ్గర శుక్రవారం అర్ధరాత్రి సయ్యద్ నజఫ్ అలీ అనే రౌడీషీటర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో నరికి దారుణంగా హత్య చేశారు. మృతుడిపై 3 మర్డర్ కేసులున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# ఓరుగల్లు అదిరిపోవాలి

మొదటిపేజీ తరువాయి

దిశానిర్దేశం చేశారు. స్మార్ట్‌సిటీ పథకంలో భాగంగా చేపట్టినవి, ప్రగతిలో ఉన్నవి, చేపట్టాల్సిన పనులపై రివ్యూ చేస్తారని తెలిపారు. సమీక్షలో ముఖ్యంగా వరంగల్ పాత మాస్టర్‌ప్లాన్‌ను మార్చాల్సిన అవసరం ఉందని, వరంగల్ సమగ్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ 2050ని రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో భూగర్భ డ్రైనేజీ, స్మార్ట్ సిటీ పథకంపై అధికారులకు పలు సూచనలు చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కాళోజీ కళాక్షేత్రం నిర్మాణంపై కూడా పలు సూచనలు చేశారు. అంతే కాకుండా హైదరాబాద్‌తో సమానంగా వరంగల్ ను అభివృద్ధి చేయాలన్నారు. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**నాలాల ఆక్రమణపై దృష్టి పెట్టాలి**

ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్‌టైల్ పార్కుకు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండేలా చూడాలని సూచించారు. స్మార్ట్ సిటీ మిషన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై ఇకనుంచి ప్రతీ 20రోజులకోసారి ఇన్ చార్జి మంత్రి సమీక్ష నిర్వహించాలని సీఎం ఆదేశించారు. నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వరంగల్లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి.. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# సీబీఐ జ్యుడీషియల్ కస్టడీకి కేజ్రీవాల్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆప్ పార్టీ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను 14 రోజుల పాటు సీబీఐ జ్యుడీషియల్ కస్టడీకి అనుమతిస్తూ ఢిల్లీ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ చేసిన విజ్ఞప్తి మేరకు కోర్టు శనివారం కేజ్రీవాల్ను జ్యుడిషియల్ కస్టడీలోకి తీసుకునేందుకు అంగీకారం తెలిపింది. కేజ్రీవాల్ విచారణ సమయంలో సరిగా సహకరించలేదని సీబీఐ రిమాండ్ దరఖాస్తులో పేర్కొంది. నేరం నుంచి తప్పించుకునేందుకు సాక్ష్యాధారాలకు విరుద్ధంగా సమాధానాలు ఇచ్చారని, కొన్ని ప్రశ్నలకు అసలు సమాధానమే చెప్పలేదని వెల్లడించింది. ఇదంతా కేజ్రీవాల్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారని ఆరోపించింది. మరికొన్ని రోజుల పాటు ఆయనను కస్టడీకి అప్పగించాలని న్యాయస్థానాన్ని కోరింది. సీబీఐ అభ్యర్థనను పరిశీలించిన ఢిల్లీ న్యాయస్థానం, కేజ్రీవాల్‌ను జులై 12 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో మళ్లీ ఆయనను తిహాడ్ జైలుకు తరలించారు.

# రెండు రోజుల్లో నీట్ పీజీ పరీక్షలు ప్రకటన

**- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్**




**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** వైద్య విద్య పీజీ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే నీట్‌పీజీ పరీక్ష షెడ్యూల్ రెండు రోజుల్లో వెలువడనున్నది. నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (ఎన్బీఈ) ఈ మేరకు ప్రకటన చేస్తుందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం చెప్పారు. నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహణలో అవకతవకలు, ప్రశ్నాపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో నీట్ పీజీ సహా పలు పోటీ పరీక్షలను కేంద్రం రద్దు చేసిన సంగతి తెలిసిందే. హర్యానాలో బీజేపీ రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా పంచ్‌కులలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడుతూ.. ఒకటి, రెండు రోజుల్లో నీట్ పీజీ పరీక్ష తేదీలను ఎన్బీఈ ప్రకటిస్తుందని చెప్పారు. రద్దు చేసిన మూడు ప్రవేశ పరీక్షల నిర్వహణ తేదీలను త్వరలో ప్రకటిస్తామని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) పేర్కొన్న మరునాడే ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ప్రవేశ పరీక్షల నిర్వహణలో సమగ్రత లోపించిందని కేంద్ర విద్యాశాఖకు నివేదికలు అందడంతో ఈ నెల 18న యూజీసీ నెట్ పరీక్ష రద్దు చేసినట్లు ప్రకటించింది. తిరిగి ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ నాలుగు మధ్య యూజీసీ నెట్ పరీక్ష జరుగనున్నది. డార్క్ నెట్ లో లీకైన ప్రశ్నాపత్రం టెలిగ్రామ్ యాప్ ద్వారా సర్క్యులేట్ అయిన ఘటనపై సీబీఐ దర్యాప్తు చేస్తుందని ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు.

# తమ్ముడూ నీవు పోయి అప్పుడే యాడాదైందా?

మొదటిపేజీ తరువాయి

ప్రజలను ఉర్రూతలూగించిన అద్భుత కళాకారుడు సాయిచంద్. మన అందరి ఆప్తుడు.. చిరకాలం మా గుండెల్లో నిలిచపోయే తమ్ముడు. భవిష్యత్‌లో సాయి కుటుంబం కోసం ఎల్లవేళలా పార్టీ తరపున ఆ కుటుంబానికి అండగా ఉంటాం. ఆనాటి నుంచి నేటి వరకు ఎలా అండగా ఉన్నామో భవిష్యత్‌లో కూడా ఉంటాం. సాయి జ్ఞాపకార్థం పాటల సీడీలు, సంకలనాలు, పుస్తకాలు తీసుకొచ్చిన సోదరులకు అభినందనలు. తమ్ముడి ఆత్మ శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అని కోరుకుంటూ కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# అంతా లెక్క ప్రకారమే

మొదటిపేజీ తరువాయి




చంద్రబాబు ప్రయత్నం చేశారన్నారు. ఏడు మండలాలను ఆంధ్రాకు తీసుకుని.. సీలేరు పవర్ ప్రాజెక్టును ఏపీలో కలుపుకున్నారన్నారు. పీజీసీఎల్‌లో వాటా ఉండాలంటే ఏదో ఒక సంస్థతో విద్యుత్ ఒప్పందం ఉండాలన్నారు. తెలంగాణ తీసుకున్నప్పుడే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు రూ.4.90 పైసలకు విద్యుత్ తీసుకున్నారన్నారు. కేసీఆర్‌పై నిందలు వేద్దామని ఉద్దేశంతోనే ఆరోపణలు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ డిమాండ్ మేరకు విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. సబ్ క్రిటికల్ టెక్నాలజీతో దేశంలో 17 ప్రాజెక్టులు నిర్మాణవుతున్నాయన్నారు. భద్రాద్రి 800 మెగావాట్లతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీ, యాదాద్రి సబ్ క్రిటికల్ టెక్నాలజీతో పవర్ ప్లాంట్ల నిర్మాణం చేపట్టామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమోతో సబ్ క్రిటికల్, సూపర్ క్రిటికల్ టెక్నాలజీ అనే తేడా లేకుండా పోయిందన్నారు. అన్నీ అనుకూలంగా ఉన్న తర్వాతనే దామరచర్లలో యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టామన్నారు. బొగ్గు కేటాయింపు కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉందన్నారు. ప్రతి పవర్ ప్లాంట్ 10శాతం, విదేశీ బొగ్గును వాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రూల్ పెట్టిందన్నారు. సింగరేణి బొగ్గు ఉండడం వలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంగా తాము ఒప్పుకోలేదన్నారు. మేము కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని తక్కువ రేటుకు ఇస్తే ఏపీ ప్రభుత్వం ఎక్కువ రేటుకు ఇచ్చిందన్నారు. విద్యుత్ విచారణ కమీషన్ ప్రజలకు తప్పుడు సంకేతం ఇచ్చే ప్రయత్నం చేసిందన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో ఆరువేల కోట్ల నష్టం జరిగిందని తప్పుడు ప్రచారం చేశారన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి కేసీఆర్ ఒక్కరే ఒప్పందం రాసుకోలేదన్నారు. కేసీఆర్, రమణ్‌సింగ్ మధ్య రాష్ట్ర ముఖ్యమంత్రులుగా విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందం జరిగిందన్నారు. విచారణ కమిషన్ సరిగా లేదని నేను లేఖ రాశానన్నారు. వాస్తవాలను ప్రజలకు చెప్పాలనే ఉద్దేశంతోనే నేను విద్యుత్ విచారణ కమిషన్‌కు లేఖ రాశానన్నారు. విద్యుత్ ఒప్పందాలు, పవర్ ప్లాంట్ల నిర్మాణాల్లో ప్రభుత్వ రంగ సంస్థల మధ్య జరిగాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వాల మధ్య ఎక్కడైనా లంచం తీసుకునే అవకాశం ఉంటుందా? అని ప్రశ్నించారు. లేఖ చూసిన తర్వాత విచారణ కమిషన్ చైర్మన్ మనసు మార్చుకుంటారని భావిస్తున్నామన్నారు.



# మొన్న ఢిల్లీ.. నిన్న రాజ్‌కోట్ ఎయిర్‌పోర్ట్

మొదటిపేజీ తరువాయి

వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటికే ఐఎండీ తుఫాన్ హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే ఐదు రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని వెల్లడించింది. దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో టెర్మినల్ 1 వద్ద పైకప్పు కుప్పకూలింది. శుక్రవారం తెల్లవారు జామున 5 - 5.30 గంటల మధ్య ఒక్కసారిగా పైకప్పు, ఇనుప పిల్లర్లు కూలిపోయాయి. దీంతో కింద ఉన్న పలు కార్లు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో ఢిల్లీలోని రోహిణి ప్రాంతానికి చెందిన రమేశ్ కుమార్(45) అనే క్యాబ్ డ్రైవర్ మరణించగా, మరో ఆరుగురికి గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని సమీపంలోని దవాఖానలకు తరలించారు. ప్రస్తుతం వీరి పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు తెలిపారు. ఢిల్లీ అగ్నిమాపక శాఖ, సీఐఎస్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలికి చేరుకొని శిథిలాల కింద చిక్కుకున్న ఒకరిని రక్షించాయి. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలిని పరిశీలించి, పరిస్థితిని సమీక్షించారు. మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. అదే విధంగా గాయపడిన వారికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వనున్నట్లు వెల్లడించారు.



పెరుగుతున్న ఆర్థిక వనరులు, లగ్జరీలపై ప్రాధానత్య రియల్ ఎస్టేట్ రంగంలోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పటి లాగా సాధారణ ఇంటితో నెట్టుకొచ్చిన జనాలు కూడా విశాలమైన, సకల సదుపాయాలు ఉండే లగ్జరీ ప్రాజెక్టులలో ఇంటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కరోనా తర్వాత లగ్జరీ సెగ్మెంట్‌లో క్రమంగా డిమాండ్ పెరుగుతూనే ఉంది. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ చేసిన అధ్యయనంలో ప్రీమియం ఇండ్ల వైపు జనాలు మొగ్గు చూపుతున్నారని తేలింది. ప్రధానంగా మెట్రో నగరాల్లో ఈ తరహా ట్రెండ్ ఎక్కువగా ఉందని వెల్లడించింది. దేశవ్యాప్తంగా 1.22లక్షల యూనిట్లను ప్రామాణికంగా తీసుకుని రూపొందించిన అమ్మకాల సరళి ఆధారంగా... 37శాతం అంటే దాదాపు 35వేలకు పైగా యూనిట్లు లగ్జరీ సెగ్మెంట్‌లోని యూనిట్లేనని తేల్చారు. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో జరిగిన అమ్మకాల ద్వారా ఈ రిపోర్టును రూపొందించగా... ఇందులో అత్యధిక అమ్మకాలు మెట్రో నగరాల్లో జరుగుతున్నాయని పేర్కొంది. దేశంలోని ప్రధానమైన ఎనిమిది మెట్రో నగరాలకే ఈ తరహా ట్రెండ్ పరిమితం కాలేదని, టైర్-2 నగరాల్లోనూ ఈ తరహా లగ్జరీ జీవనశైలిని కోరుకునే వారి సంఖ్య ఏటా పెరుగుతున్నట్లుగా ఈ నివేదిక ద్వారా స్పష్టం అవుతుంది. అంటే ఇన్నాళ్లు ప్రధాన మెట్రో నగరాలను కేంద్రంగా చేసుకుని ఎదిగిన రియల్ ఎస్టేట్ రంగం... క్రమంగా తన ఉనికిని టైర్-2 నగరాలకు కూడా విస్తరిస్తున్నట్లుగా పేర్కొంది.

# మెట్రో నగరాల్లో లగ్జరీ ఇండ్లే హాట్ కేక్

## దేశవ్యాప్తంగా ప్రీమియం ఇండ్లకే కొనుగోలుదారుల ఇంట్రెస్ట్

## మొత్తం అమ్మకాల్లో 37 శాతం ప్రీమియం ప్రాపర్టీలే

## ప్రాప్ టైగర్ కన్సల్టెన్సీ అధ్యయనంలో వెల్లడి

## హైదరాబాద్‌లోనూ క్రమంగా పెరుగుతున్న ప్రీమియం వాటా



### హైదరాబాద్‌లోనూ లగ్జరీ ఇండ్లకు డిమాండ్...

దేశవ్యాప్తంగా రూ.కోటి అంతకంటే విలువైన లగ్జరీ ఇల్లు ఫ్లాట్లకు డిమాండ్ పెరుగుతోంది. ఇప్పుడు కోటి ఉంటేనే కోరుకున్న ఇల్లు లభిస్తోంది. ఈ మేరకు ప్రముఖ స్థిరాస్తి సేవల సంస్థ ప్రాప్‌టైగర్ వెల్లడించింది. హైదరాబాద్ మహా నగరం వేగంగా విస్తరిస్తోంది. నగరం నలుమూలలా రియల్ ఎస్టేట్ వేగంగా వృద్ధి చెందుతోంది. భూముల ధరలు, ఇళ్ల నిర్మాణ ఖర్చు భారీగా పెరుగుతోంది. ప్రజలు సైతం విశాలమైన లేఔట్లలో అధునాతన సౌకర్యాలతో నివాస గృహం ఉండాలని కోరుంటుకున్నారు. ఇలాంటి వారి సంఖ్య నానాటికీ పెరుగుతుండడంతో ఇప్పడు రూ. 50లక్షల నుంచి కోటి రూపాయలు అంతకంటే విలువైన ప్రీమియం ఇల్లు సర్వసాధారణ విషయంగా మారిందని స్థిరాస్తి సేవల సంస్థ ప్రాప్ టైగర్ వెల్లడించింది. లగ్జరీ ఇల్లు కొనుగోలుకే ప్రజలు మొగ్గు చూపుతున్నారని తెలిపింది. హైదరాబాద్ మహానగరంలో ప్రస్తుతం రూ. 50 లక్షలు పైనే కోరుకున్న ఇల్లు లభ్యమవుతున్నట్లు రియల్ ఎస్టేట్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రజలు సైతం రూ.50 లక్షలలోపు ఇళ్ల కంటే ఆపైన ధర ఉండే విశాలమైన, లగ్జరీ సౌకర్యలతో ఉండే ఇంటిని కొనుగోలు చేసేందుకే మొగ్గు చూతున్నట్లు వెల్లడైంది. ఈ క్రమంలో బిల్డర్లు సైతం బడ్జెట్ ధరలోని ఇళ్ల నిర్మాణాలకు బదులుగా లగ్జరీ ఇళ్ల నిర్మాణం చేస్తున్నారు.

**విశాలభారతి, హైదరాబాద్ :**

దేశ వ్యాప్తంగా 8 ప్రధాన నగరాల్లో జనవరి మార్చి కాలం నాటి అమ్మకాల తీరును పరిశీలించింది. మొదటి త్రైమాసికంలో 1,20,640 ఇళ్లు, ఫ్లాట్లు విక్రయమైనట్లు ప్రాప్‌టైగర్ తెలిపింది. అయితే అందులో 37 శాతం మేర ప్రీమియం సెగ్మెంట్ ఇండ్లే ఉన్నట్లుగా వెల్లడించింది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, ఢిల్లీ ఎన్‌సీఆర్, ముంబై మెట్రోపాలిటిన్ రీజియన్, పుణే నగరాల్లో ఈ తరహా అమ్మకాలు జోరుగా ఉన్నట్లుగా పేర్కొంది. రూ. 75 లక్షల నుంచి రూ. కోటి మధ్య ధర ఉండే ఇళ్ల విక్రయాలు మరియు రూ. 1 కోటి నుండి 5 కోట్లపై విలువ చేసే విల్లాలు విక్రయాలు కూడ గణనీయంగా పెరిగినట్లు తెలిపింది. 2019లో ప్రీమియం ఇళ్ల విక్రయాలు 16 శాతమే ఉండేవని, కానీ అది ఇప్పుడు 37 శాతానికి చేరుకున్నట్లు తెలిపింది. దేశంలో రియల్ ఎస్టేట్ రంగం వృద్ధి చెందుతుందని, అందులో ప్రీమియం ఇండ్లకు ఉన్న గిరాకీయే నిదర్శనమని ప్రాప్ టైగర్.కామ్ గ్రూప్ రూపొందించిన నివేదిక ద్వారా వెల్లడైంది.

**ఉపాధి అవకాశాలతో మెట్రోలకు ప్రాధాన్యత**

మెట్రో నగరాలను కేంద్రంగా చేసుకునే కంపెనీలు పెట్టుబడికి ప్రాధాన్యతనిస్తున్నాయి. దీంతో జీవనోపాధి కోసం వెదుకుతూ పుష్కళంగా చేరిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో మెట్రో నగరాలకు ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ క్రమంలో పల్లెటూర్లు, సాధారణ పట్టణాలను విడిచి మెట్రో నగరాల వైపు జనాలు పయనం అవుతున్నారు. ఈ క్రమంలో మెట్రో నగరాల్లో గడిచిన దశాబ్ద కాలంగా జనాభా విపరీతంగా పెరుగుతుండటమే ప్రధాన కారణం. పెరిగిన జనాభాకు అనుగుణంగా రియల్ ఎస్టేట్ కంపెనీలు కూడా విభిన్నమైన ప్రాజెక్టులను నిర్మిస్తున్నాయి. అయితే ఇందులో ఎక్కువగా లగ్జరీ సెగ్మెంట్ ఇండ్లను కట్టి, కొనుగోలుదారులను ఆకట్టుకుంటున్నాయి. దీంతో మెట్రో నగరాల్లో విద్యా, ఉద్యోగ, వైద్య సదుపాయాల దృష్ట్యా, మెరుగైన జీవనశైలిని కోరుకుంటూ మెట్రో నగరాలకు ప్రాధాన్యతనిస్తున్నారు. అయితే ఆర్థిక వనరులు, లోన్ సదుపాయాలు, ప్రోత్సాహకాలతో బడ్జెట్ ఇండ్ల కంటే విశాలమైన, సకల సదుపాయాలు ఉండే లగ్జరీ ఇండ్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ తరహా ట్రెండ్ ఢిల్లీ, ముంబై వంటి నగరాల కంటే హైదరాబాద్ నగరంలోనే ఎక్కువగా పెరుగుతుండటం విశేషం. మిగతా మెట్రో నగరాలతో పోల్చితే హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం వేగంగా వృద్ధి చెందడమే ప్రధాన కారణంగా చెబుతున్నారు. అదే విధంగా భూముల ధరలు, నిర్మాణ ఖర్చు తక్కువగా ఉండటంతో కూడా హైదరాబాద్ నగరంలో మిగతా నగరాల కంటే తక్కువ ధరకే ప్రీమియం ఇండ్లను కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది.



**ఐటీ కారిడార్‌లో పెరిగిన అద్దెలు**

నివాస గృహాల అద్దెలు భారీగా పెరుగుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ జూన్ 2024 త్రైమాసికంలో సగటున 24 శాతం మేర అద్దె పెరిగిందని స్థిరాస్తి సేవల సంస్థ మరో రియల్ ఎస్టేట్ సంస్థ అధ్యయనంలో తేలింది. అనరాక్ నివేదిక ప్రకారం 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలోని డబుల్ బెడ్రూం ప్లాట్ పెరుగుదల దేశంలోని ప్రధాన మెట్రో నగరాలైన ఢిల్లీ ఎన్‌సీఆర్, ముంబై, మెట్రోపాలిటిన్ రీజియన్, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, పుణే, బెంగళూరులలో మధ్యస్థాయిలో ఉందని పేర్కొంది. ఇక హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, రాయదుర్గం వంటి పరిసర ప్రాంతాల్లో ఏప్రిల్ జూన్‌లో ఇళ్ల అద్దె సగటున 3 శాతం మేర పెరిగినట్లు నివేదిక తెలిపింది. ఇదే ప్రాంతంలో జనవరి మార్చి మధ్య అద్దెల్లో వృద్ధి సగటున 5 శాతం పెరిగినట్లు తెలిపింది. అంటే పెరుగుతున్న ఆర్థిక ప్రోత్సాహకాల దృష్ట్యా సరైన ప్రాంతాలను ఎంపిక చేసుకుని సొంతింటిని కొనుగోలు చేయడం వలన రెంటల్ ఇన్‌కం పొందేందుకు వీలుగా ఉంటుందని పేర్కొంది.

### రూ. 50లక్షల పైనే...

రూ. 50లక్షల లోపు ఇండ్లు ఇప్పడు సర్వసాధారణంగా మారిపోయాయి. ఈ తరహా ఇండ్లను ఆఫర్డబుల్ రేంజ్‌గా పరిగణిస్తున్నారు. పెరుగుతున్న ఆదరణ ఉన్నప్పటికీ వీటి లభ్యత ఏమాత్రం తగ్గడం లేదు. కానీ లగ్జరీ యూనిట్లను పరిమితంగా నిర్మించడంతో అమ్మకాలు వేగంగా పూర్తి అవుతున్నాయి. దీంతో లగ్జరీ ప్రాజెక్టుల ఆదరణ సహజంగా ఏర్పడుతుంది. ఇందులో ఎక్కువగా రూ. 80లక్షల పైనే ఉండే ప్రీమియం ఇండ్లను బిల్డర్లు క్రమగా పెంచుతుండటంతో ఈ తరహా యూనిట్లకు డిమాండ్‌ను పెంచుతుంది. ఇక కరోనా తర్వాత వర్క్ ఫ్రం హోం విధానం అనివార్యం కావడంతో ఇంట్లోనూ ఆఫీస్ స్పేస్ కూడా తప్పనిసరిగా మారింది. దీంతో కొనుగోలుదారులు తప్పనిసరిగా ఇంటిలోనే ఆఫీస్‌కు అనువుగా ఉండేలా చూసుకుంటున్నారు. బడ్జెట్ ఇండ్లలో ఈ తరహా సదుపాయాలకు అవకాశం లేకపోవడంతోనే ఈ తరహాలో విశాలమైన ఇండ్లను కొనుగోలు చేస్తున్నారు. దీంతో రూ. 80లక్షలు దాటిన సొంతింటిని కొనుగోలు చేసే వారి సంఖ్య మెట్రో నగరాల్లో ఎక్కువగా ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.



# ధర్మపురి శ్రీనివాస్ కన్నుమూత



**ఆర్మూర్ విశాల భారతి** సీనియర్ రాజకీయ నాయకులు ధర్మపురి శ్రీనివాస్ 75 (డి.ఎస్) కన్ను మూశారు. శనివారం తెల్లవారుజామున హైదరాబాద్ లో తన నివాసంలో గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిసింది. ధర్మపురి శ్రీనివాస్ కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్నాడు. క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ధర్మపురి శ్రీనివాస్ స్వస్థలం నిజామాబాద్ జిల్లా వేల్పూర్ లో జన్మించారు. ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తగా చేరి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. ఆర్బిఐ లో ఉద్యోగం చేస్తుండగా దివంగత ప్రధాని ఇందిరా గాంధీ పిలుపుమేరకు రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడానికి ఉద్యోగానికి సైతం రాజీనామా చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నిజామాబాద్ అసెంబ్లీ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా క్యాబినెట్ సోదరులను పనిచేశారు. 2004, 2009 లలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడం కోసం ధర్మపురి శ్రీనివాస్ పీసీసీ వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కలిసి పని చేశారు. 2014లో జరిగిన ఎన్నికల్లో నిజాంబాద్ రూరల్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవి చూశారు. తదనంతరం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. బిఆర్ఎస్ లో చేరి ప్రభుత్వ సలహాదారుగా రాజ్యసభ సభ్యులుగా పనిచేశారు. ధర్మపురి శ్రీనివాస్ కు ఇద్దరు కుమారులు.. పెద్ద కుమారుడు ధర్మపురి సంజయ్ నిజామాబాద్ మొట్టమొదటి మేయర్ గా పని చేశారు. రెండవ కుమారుడు ధర్మపురి అరవింద్ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా రెండవసారి ఎన్నికయ్యారు. ధర్మపురి శ్రీనివాస్ పార్థివ దేహాన్ని హైదరాబాద్ నుండి నిజామాబాద్ కు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారని తెలిసింది అంత్యక్రియలు ఆదివారం జరగనున్నట్లు సమాచారం.

# రైతుల శ్రేయస్సుకై ప్రభుత్వం కృషి

- సుంకరి మల్లేష్ గౌడ్
- రైతు బంధు పై రైతుల అభిప్రాయ సేకరణ
- అభిప్రాయాల వెల్లడించిన రైతులు




**చిట్యాల, విశాలభారతి:** రైతుల శ్రేయస్సుకై ప్రభుత్వం కృషి చేస్తుందని చిట్యాల పిఎసిఎస్ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్ అన్నారు. రైతుభరోసా అమలుపై ప్రభుత్వం రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించడంతో పిఎసిఎస్ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో చిట్యాల పిఎసిఎస్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిసిఒ కిరణ్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పిఎసిఎస్ పరిధిలోని గ్రామాల రైతుల అధికారులు ప్రత్యేక సమావేశం అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలు రైతులు 10 ఎకరాల వరకు రైతు భరోసా అమలు చేయడం వల్ల రైతులకు న్యాయం జరుగుతుందని కొందరు తెలపగా కొందరు రైతులు ఐదు ఎకరాల వరకు రైతు భరోసాని పరిమితం చేస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తుందని అలాకాకుండా దొడ్డు ఒడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని కోరారు. అనంతరం సుంకరి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సుకోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకోసమే చిన్న సన్న కారు రైతులు ఎవరు కూడా నష్టపోకుండా ఉండాలని రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందని రైతు సంక్షేమం గూర్చి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.డిసిఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వ్యవసాయేతర భూములకు కూడా రైతుబంధు ఇవ్వడం జరిగింది.గతంలో ఏ ప్రభుత్వమైనా పాలసీ చేసి కింది స్థాయిలో అమలు చేసేవారు. కానీ ఈసారి ఈ ప్రభుత్వము కింది స్థాయిలో రైతుల యొక్క అభిప్రాయాలు తీసుకొని ఆ నివేదిక ద్వారా పాలసీలను తయారు చేయడం మంచి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఆర్ విజయ్,ఏ ఆర్ విజయ్ కృష్ణ,మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,ఎంఏవో గిరిబాబు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ మెండే సైదులు, కౌన్సిలర్ రెముడాల లింగస్వామి, డైరెక్టర్లు జగిని బిక్షం రెడ్డి, కొమరయ్య గోపగోని వెంకన్న, వెంకటేశం, కన్నబోయిన శ్రీశైలం,కోనేటి నరసింహ, ఏఈవోలు వికాస్, విజయలక్ష్మి,నాయకులు పోకల దేవదాసు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ చామలని కలిసిన శ్రవణ్ రెడ్డి

**నకిరేకల్, విశాలభారతి:** భువనగిరి పార్లమెంటు సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి తొలి సారిగా హైదరాబాద్ వచ్చిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని శంషాబాద్ విమానాశ్రయంలో చిట్యాల మున్సిపాలిటీకి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు రామిడి శ్రవణ్ రెడ్డి కలిశారు. ఈ సందర్భగా శుభాకాంక్షలు తెలియజేశారు.



## నవధాన్యాలు, పచ్చిరొట్ట ఎరువుల వాడకంపై అవగాహన కార్యక్రమం

**చిగురుమామిడి, విశాల భారతి:** చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలొ డబ్ల్యూడబ్ల్యూఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి ఆధ్వర్యంలో గ్రామ రైతులతో కలిసి క్షేత్ర ప్రదర్శన చేసి, సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త రామారావు మాట్లాడుతూ వేసవిలో పెసర, బబ్బేర, మినుములు, మొక్కజొన్న, గోధుమలు, రాగులు, సజ్జలు, జొన్నలు, శనగలు, పిల్లి పెసర పెసర, జీలుగు మొదలైన నవధాన్య, పచ్చిరొట్టఎరువులు దుక్కిలో చల్లుకొని రెండు,మూడు నీటి తడులు ఇచ్చి 45 రోజుల వయసులో పూత దశలో వాటిని భూమిలో కలియదన్నాలి. దీనివల్ల భూమిలో సూక్ష్మ పోషకాల లోపం తగ్గి రైతులు ఏ పంటలు వేసుకున్న వాటిలొ పోషక లోపాలు లేకుండా ఉంటాయి అన్నారు. అధిక పురుగు మందులు వాడడం వలన రైతులకు పెట్టుబడి పెరిగి పర్యావరణ కలుషితం కూడా ఎక్కువ అవుతుంది. అలాగే నవాబుపేట, గాగిరెడ్డిపల్లి గ్రామాల్లో వర్మీ కంపోస్ట్ షెడ్డుల్లో వానపాములు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది రామారావు, రమేష్, సాయి కిరణ్, తిరుపతి, జితేందర్ రెడ్డి శ్రీనివాస్, రెండు గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.



## విద్యుత్ శాఖ అధికారులతో ప్రభుత్వ విప్ రివ్యూ సమావేశం

- రైతుల పట్ల విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించం

**ఆలేరు, విశాలభారతి:** యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలపై సమీక్ష చేసి నియోజకవర్గం లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో కరెంటు బిల్లులు అర్హులందరికీ అందేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకి కొత్త సబ్ స్టోర్ మంజూరు చేయాలని అధికారులు అడగగా దానికి ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించారు. లూస్ లైన్స్ ఇండ్లపై నుండి వెళ్తున్న కరెంటు లైన్లను మార్చాలని అధికారులను ఆదేశించారు.బాహుపేట,రఘునాధపురం భసంతపురం, మంతపురి, గ్రామాల్లో,ఇళ్ల పై ఉన్న వైర్లను మార్చాలని ఆదేశించారు.ఆత్మకూరు కోరిటికల్ బొమ్మలరామారం నాగినేనిపల్లి,రాజపేట దూది వెంకటాపురం,గుండాల సీతారాంపురం,గ్రామాల్లో కొత్త సబ్ స్టేషన్ వరకు అనుమతులను కోరామన్నారు.



## విద్యార్థులకు పెన్నులు, బుక్స్ పంపిణీ

- స్వచ్ఛంద యువకుడు బానోత్ భాను ప్రకాష్ నాయక్

**కురవి, విశాలభారతి:** మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రాథమికోన్నతి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు నోట్బుక్ లు పెన్నులు స్వచ్ఛందంగా యువకుడు బానోత్ భాను ప్రకాష్ నాయక్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు బానోత్ లక్ష్మణ్ నాయక్ లు చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బానోత్ భాను ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ... మా నాన్న బానోత్ లక్ష్మణ్ నాయక్ గ్రామంలో ప్రజా ప్రతినిధిగా ప్రజలకు ఎన్నో స్వచ్ఛంద సేవలు అందించారని ఆయన బాటలోనే తన కొడుగ్గా సేవ చేసే సేవ చేయాలని దృక్పథంతో వివిధ మండలాల పాఠశాలలోనే ఎన్నో కార్యక్రమాలు చేస్తూ శనివారం హై స్కూల్ ప్రైమరీ స్కూల్లోని విద్యార్థులకు బుక్స్ పెన్నులు ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు మేము మందించే ఈ చిరు కానుకను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పిల్లల బంగారు భవిష్యత్తుని తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నారని వారి మేధాశక్తిని ఉపయోగించుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు. రాబోవు రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు చేపట్టబోతున్నట్టు. మేము చేసే కార్యక్రమాలకు మీ అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో దైద భద్రయ్య, ప్రధాన ఉపాధ్యాయులు ఎం.డి వహీద్, ఉపాధ్యాయులు కే.ఉప్పలయ్య, దైద వెంకటేశ్వర్లు, బి.వెంకన్న, విజయ రాజు,నరసింహ చారి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏ.కే.వి.ఆర్ 38 వర్ధంతి

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని ముల్కనూర్ సహకార మార్కెటింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏకే విశ్వనాథరెడ్డి 38వ వర్ధంతి సొసైటీ ఆవరణలో సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. విశ్వనాథరెడ్డి కాంస్య విగ్రహానికి సంఘం సీనియర్ సభ్యులు ఏనుగు వీర మల్లారెడ్డి వీరారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం సభ్యులు మౌనం పాటించారు. ఏర్పాటుచేసిన సంతాప సభలో అధ్యక్షులు మాట్లాడుతూ... విశ్వనాథ రెడ్డి స్మరించుకుంటూ రాబోయే రోజుల్లో ఆయన ఆశయాలతో ముందుకు వెళ్లాలని సూచించారు. సంఘం ప్రారంభంమై సం.67 అవుతుంది. ఇప్పటికి నాలుగు తరాల సభ్యులు సభ్యత్వాలు పొందుతున్నారని సభ్యులతో పాటు సభ్యుల పిల్లల సంక్షేమము వారి చదువుల విషయంలో కూడా సంస్థ పూర్తిస్థాయి శ్రద్ధ వహిస్తూ వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే అటువంటి బాధ్యత సొసైటీ తీసుకుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మార్పాటి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కదారి ఆదామ్, కార్యవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.




## రైతు భరోసా పై రైతుల అభిప్రాయ సేకరణ

- వెలిమినేడు గుండ్రాంపల్లిలో సర్వసభ్య సమావేశం
- అభిప్రాయాలు వెల్లడించిన రైతులు

**చిట్యాల విశాలభారతి:** మండలంలోని వెలిమినేడు, గుండ్రాంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పథకంపై రైతుల అభిప్రాయాలను తెలుసుకోవాలని నిర్ణయించడంతో వెలివినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశంలో రైతు బంధు పథకం పైన రైతుల సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిసిఓ కిరణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ రైతుల యొక్క అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సమావేశంలో రైతులు పెద్ద ఎత్తున హాజరై తమ అభిప్రాయాలు తెలియజేసారు. రైతు బంధు 5 ఎకరాల వరకు ఇస్తే సరిపోతుందని కొందరు రైతులు, 10ఎకరాలకు వరకు ఇస్తే సరిపోతుందని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ చైర్మన్ డైరెక్టర్ పిశాటి బీష్మారెడ్డి, డైరెక్టర్లు గడ్డం సత్తిరెడ్డి, ఏదుళ్ల అజిత్ రెడ్డి,టేకుల కవితా అంజిరెడ్డి,మామిడి శ్రీరాములు, మురాల గోపయ్య, మేడి అచ్చమ్మ,అధికారులు విజయ్ కుమార్, విజయ్ క్రిష్ణ, ఏఓ గిరి బాబు, ఏఈవో క్రిష్ణ కుమారి, సీఇఓ బొంతల రాజి రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# వాజేడు ఎస్సైకు సన్మానం

**వాజేడు విశాలభారతి:** వాజేడు పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన హరీష్కు కాంగ్రెస్ పార్టీ వాజేడు మండల నాయకులు శనివారం శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫ్రెండ్లీ పోలీస్ సింగ్ విధానాన్ని పెంపొందిస్తూ యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా అవేర్నెస్ కల్పించాలని కోరారు.



## టిపిసిసి అధ్యక్ష పదవి బలరాం నాయక్ కే ఇవ్వాలి

- ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్

**మహబూబాబాద్,విశాలభారతి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి లంబాడి సామాజిక వర్గానికి చెందిన పోరిక బలరాం నాయక్ కే కేటాయించాలని లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగలోతు భీమా నాయక్ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీకి విజ్ఞప్తి చేశారు. శనివారం లంబాడి హక్కుల పోరాట సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో గుగులోతు భీమా నాయక్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి లంబాడీలు కీలక పాత్ర పోషించిన విషయం యావత్ రాష్ట్ర ప్రజలకి తెలిసిన విషయమే, కేవలం లంబాడీల ఓట్ల ద్వారానే ఓడిపోయామని సాక్షాత్తు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాము నిర్వహించుకున్న సమీక్ష సమావేశంలో మీడియా ముందు మాట్లాడారు. కానీ నేటి వరకు కాంగ్రెస్ పార్టీ లంబాడీలకు మొదటి మంత్రి వర్గం సమావేశంలో మంత్రి పదవి ఇవ్వడంలో కొంత మేరకు విఫలం అయింది, ప్రస్తుతం జరుగుతున్న మంత్రి వర్గ విస్తరణలో లంబాడీలకు మంత్రి పదవితో పాటు, తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వాలని భీమా నాయక్ డిమాండ్ చేశారు. సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా సలహాదారుడు బాణోత్ విష్ణు నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి రాందాస్ నాయక్, డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మంగిలాల్ నాయక్, కురవి మండల అధ్యక్షులు శ్రీను నాయక్, వీరన్న నాయక్, సంపత్ నాయక్, రాములు నాయక్, రవి నాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ తప్పదు

- జిల్లా ఉద్యాన అధికారి నాగయ్య

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రభుత్వ ఉద్యోగం చెసే ప్రతి ఒక్క ఉద్యోగికి విరమణ చేయక తప్పదని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన పట్టు పరిశ్రమ సహాయ సంచాలకులు ఎస్ వీర కుమార్ అభినందన సభ ఆర్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ ల్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరు తన ఉద్యోగ కాలం లో నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వం అందించే పథకాలు లబ్ధిదారుల కు అందేలా చూడాలనీ అప్పుడే ప్రజల మన్నలు పొందుతామని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన వీరకుమార్ ను ఉద్యాన శాఖ సిబ్బంది, రైతులు,బంధువులు, మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రాంతీయ ఉద్యాన అధికారులు కన్న జగన్, స్రవంతి సెరికల్చర్ ఏ డి ముత్యాలు, నర్సింహా రెడ్డి, ఆయిల్ పామ్ మేనేజర్ హరీష్, ఉద్యాన శాఖ సిబ్బంది సిబ్బంది, నరహరి, మురళి, నరేష్, పూల్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలి

- ఉద్యోగులు సమయాపలన తప్పక పాటించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో పని చేయుచున్న ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల జవాబుదారీతనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని శాఖల కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు జవాబుదారీతనంతో సేవలందించాలని, ఉద్యోగులు, సిబ్బంది తప్పక సమయాపాలన పాటించాలని సూచించారు. కార్యాలయాల్లో రికార్డ్ గదులతో పాటు హాజరు రిజిస్టర్స్ లను పరిశీలించారు. సమయానికి రాని సిబ్బందిపై వాకప్ చేశారు, రికార్డ్స్ గదుల్లో సరైన రీతిలో రికార్ధులను ఉంచాలని అలాగే అన్ని కార్యాలయాలను ఎప్పుడికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. తనిఖీ ల్లో భాగంగా రెవెన్యూ, ఎలక్షన్ సెల్, రెవెన్యూ రికార్డ్ రూమ్, డీపీఆర్వో , డిటివో , డి ఎంహెచ్ వో, డీపీవో, డి ఆర్ డి ఏ , డి ఎం,పౌర సరఫరాలు, డిఎస్ వో , ఉద్యాన తదితర శాఖలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముల్కనూర్ మహిళా డైరీకి ఇంటర్నేషనల్ అవార్డు

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని ముల్కనూర్ మహిళా సకృషి డైరీ ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్నట్లు అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ తెలిపారు. కొచ్చిలో మూడు రోజులపాటు అంతర్జాతీయ సదస్సు జరిగింది. మండల మహిళలతో ములకలూరు మహిళా సహకార డైరీ విధానాలు పనితీరు సభ్యుల సంక్షేమం కోసం పాటుపడుతున్న తీరు ఆదర్శమని గుర్తించి అంతర్జాతీయ అవార్డు ఎంపిక చేసినట్లు సమితి ప్రతినిధులు తెలిపారు. ఈ అవార్డు బ్రెజిలా ఐడిఎఫ్ అధ్యక్షుల చేతుల మీదుగా డైరీ అధ్యక్షురాలు ధనశ్రీ అందుకున్నారు. సమావేశంలో డైరీ జనరల్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, భారత పశుసంవర్ధక శాఖ కార్యదర్శి ఆల్క ఐ డి ఎఫ్ డైరెక్టర్ లారెన్స్ రెలెంట్స్ ఎన్డిడిబి చైర్మన్ మనిషా పాల్గొన్నారు

# బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలి

- సింగరేణికి నేరుగా కేటాయించాలి
- నెమ్మాది వెంకటేశ్వర్లు




**సూర్యాపేట, విశాలభారతి:** బొగ్గు గనుల వేలం పాట ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బొగ్గు గనుల వేలంపాటను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందుధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర ప్రభుత్వం వేలం వేస్తున్నదని అన్నారు. సింగరేణి కంపెనీ కూడా ప్రయివేటు సంస్థలతో పాటు వేలంపాటలో పోటీ పడాలని నిర్వహించిందని, తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ అన్నారు. సహజంగానే శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి కానీ వేలంపాట ద్వారా ప్రయివేటు సంస్థలకు అవకాశం ఇస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే నాలుగు బ్లాకులు గత బీఆర్ఎస్ పాలనలోనే మోడీ ప్రభుత్వం ప్రయివేటు సంస్థలకు అప్పగించిందని ఆరోపించారు. మన రాష్ట్రం నుంచే బొగ్గు గనుల శాఖామంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాదు కేంద్రంగానే వేలంపాట ప్రక్రియను ప్రారంభించటం అన్యాయమన్నారు. పైగా సింగరేణిని ప్రయివేటీకరించబోమని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. బొగ్గు బ్లాకులన్నీ ప్రయివేట్ సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణికి మిగిలేదేముందని ప్రశ్నించారు. క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపరచి మూతపడే వైపు మోడీ ప్రభుత్వం నెట్టుతున్నదని విమర్శించారు. తెలంగాణకు మణిహారంగా ఉన్న సింగరేణిని కాపాడుకునేందుకు రాష్ట్ర వ్యాపితంగా ప్రజలు కదలాలని కోరారు. మహాధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి,జిల్లా కమిటీ సభ్యులు జిల్లా పెల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, మేకనబోయిన శేఖర్, వట్టెపు సైదులు, మిట్టగనుపుల ముత్యాలు, మేకన బోయిన సైదమ్మ, పులుసు సత్యం, పల్లె వెంకట్ రెడ్డి, చిన్నపంగి నరసయ్య, ఎల్గూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక లారీ సీజ్.. డ్రైవర్ పై కేసు నమోదు

**వాజేడు, విశాలభారతి:** మండల పరిధిలోని అయ్యవారిపేట ఇసుక ర్యాంపు నుండి హైదరాబాద్ కు అధిక లోడుతో ప్రజలకు హాని కలిగించే విధంగా వెళుతున్న ఇసుక లారీని గుమ్మడిదొడ్డి గ్రామం వద్ద వాజేడు పోలీసులు పట్టుకున్నారు. ఆ లారీని అదుపులోకి ఇచ్చి తీసుకొనిలారి డ్రైవర్ ను తన వివరాలను అడిగి తెలుసుకోగా.. శ్యామకూర మదు శూరకంటి కాలనీ, వెలిమినేడు గ్రామం, చిట్యాల మండలం, నల్గొండ జిల్లా అని తెలుపగ డైవర్ పై కేసు నమోదు చేసినట్లు వాజేడు ఎస్ఐ హరీష్ తెలిపారు.



# భీమ్‌గల్ సీఐని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బాల్కొండ,విశాలభారతి:** ఇటీవలే బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ సీఐగా బాధ్యతలు తీసుకున్న నవీన్ కుమార్ ను బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు నాగేంద్రబాబు ఆధ్వర్యంలో భీమ్‌గల్ మండలం యువజన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ రవి ,భాస్కర్, విక్రమ్,భోజ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా పథకంపై అభిప్రాయ సేకరణ

**వాజేడు, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న రైతు భరోసా పథకం పై రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం ములుగు జిల్లా వాజేడు సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం రైతు వేదికలో నిర్వహించారు. ఈ సమావేశానికి సహకారసంఘం అధ్యక్షులు ఎగ్గడి అంజయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్ మాట్లాడుతూ రైతు భరోసా పథకం పై రైతులు తమ తమ అభిప్రాయాలను నేరుగా వ్యక్త పరచాలని కోరారు. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను స్వయంగా తెలిపారు రైతులు వ్యవసాయం చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా కల్పించాలని కోరారు. రైతు అభిప్రాయాలను స్వీకరించిన అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వారు పేర్కొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయండి



**పాలకీడు, విశాలభారతి:** వృద్ధాప్య పెన్షన్ నెలకు 4000 లకు పెంపు హామీ ఏమైంది? నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి మాట సంగతేంటి ఇంటి జాగా లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఎప్పుడు ఇస్తారు? పేదలకు సొంతింటి కల ఎప్పుడు నెరవేస్తారు? గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మరియు రేవంత్ ఇచ్చిన వాగ్దానాలన్నిటిని అమలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వేళ ఇచ్చిన హామీల అమలుకై కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తారు. ఇప్పటికీ అధికారంలోకి వచ్చి దాదాపు 8 నెలలు అవుతున్న ఒకటి రెండు హామీలు తప్ప ఏ ఒక్క హామీని నెరవేర్చింది లేదని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచడం కోసం టైం బాండ్ నిర్ణయించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# అధికారులు సమన్వయంతో పనిచేయాలని

**అనంతగిరి, విశాలభారతి:** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ చందూరు వెంకటేశ్వర్లు అన్నారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన చివరి సమావేశం శనివారం ముగిసింది.ఈ సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు వివిధ సమస్యలపై ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సహకరించిన అధికారులు,ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.నూతనంగా ఏర్పడిన అనంతగిరి మండల అభివృద్ధిలో నా వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయం అన్నారు.భవిష్యత్తులో కూడా కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి మండలాన్ని మరింత అభివృద్ధి పదంలోకి తీసుకెళ్లాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో తుమ్మల నాగేశ్వరరావు, జడ్పిటిసి కొణతం ఉమ, ఎంపీటీసీలు, ఎంఈఓ సలీం షరీఫ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- ఇంచార్జ్ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్
- ధరణి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, విశాలభారతి:** రెవెన్యూ శాఖ సీసీఎల్ఏ ఇంచార్జ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ధరణి పెండింగ్ దరఖాస్తులపైన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పెండింగ్ లో ఉన్న ధరణి అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కరించాలని, జిల్లాలో మండలాల వారీగా గ్రామాల వారీగా ధరణి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యలను పరిష్కరించాలని ఇంచార్జ్ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇంచార్జ్ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఆదేశాల ననుసరించి జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యల పై వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్లను ఆదేశించారు. ఈ వీడియో కన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో మహబూబాబాద్ అలివేణి, తొర్రూరు ఆర్డీవో నర్సింహ రావు,వివిధ మండలాల తహసీల్దార్లు, కలెక్టరేట్లోని రెవెన్యూ విభాగానికి చెందిన వివిధ శాఖల సూపరిండెంట్లు పాల్గొన్నారు.



# అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న జెఎంజె స్కూల్

- నిద్ర అవస్థలో విద్యాశాఖ అధికారులు
- మామూళ్ళ మత్తులో,ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని అపవాదన

**ఆలేరు, విశాలభారతి :** పట్టణంలో అక్రమంగాపాఠ్య పుస్తకాలను అమ్ముతున్న జెఎంజె పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలు పాటించకుండా పాఠ్యపుస్తకాలను విక్రయం చేస్తూ విద్యార్థులను దోపిడీ చేస్తున్న జే ఎం జె స్కూల్, యాజమాన్యం మార్కెట్లో 500 నుండి 600 రూపాయలకు విక్రయించే పాఠ్యపుస్తకాలను సదరు యాజమాన్యం వెయ్యిలకు వెయ్యిల రూపాయలకు అమ్ముతున్నారని అన్నారు. బీసీ కాలనీలో మెయిన్ రోడ్డుపై అద్దె భవనంలో పాఠ్య పుస్తకాల వ్యాపారం బహిరంగగా చేస్తున్నప్పటికీ సంబంధిత విద్యాధికారులు చోద్యం చూస్తున్నారు. జిల్లా విద్యాధికారికి సమాచార ఇచ్చినప్పటికీ వారు స్పందించకుండా స్థానిక ఎంఈఓ గారికి సమాచారం ఇవ్వమని అన్నారు ఆలేరు మండల విద్యాధికారి జె.కృష్ణ గారికి ఫోన్లో విషయం తెలుపగా పాఠ్యపుస్తకాలు అమ్మడం మాకు తెలియదు. అవి ఏ స్కూలుకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు మాకు తెలియదని మేము ఏమి చేయలేము అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాసుల నరేశ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్ ఆలేరు మండల ఉపాధ్యక్షుడు కాముని ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్ మృతి ప్రజానీకానికి తీరని లోటు

**కల్వకుర్తి విశాల భారతి** పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి డీ. శ్రీనివాస్ మృతి ప్రజానీకానికి తీరని లోటు అని మాధారం మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లో డీ.శ్రీనివాస్ పార్థీవదేహానికి నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఓ మంచి నేతను కోల్పోయినదని, ఆయన ప్రజలకు పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.




# రాజ్ భవన్ ముట్టడిని జయప్రదం చేయండి

- పివైఎల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్గొండ నాగయ్య, దరవత్ రవి

**సూర్యాపేట, విశాలభారతి:** మే 5న నిర్వహించిన నీట్ పరీక్ష పత్రాల లీకేజీ కి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని పరీక్ష ఫలితాలను రద్దుచేసి తిరిగి నిర్వహించాలని ఐక్య విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో గత కొన్ని రోజులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కనీసం స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఐక్య విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్గొండ నాగయ్య, ధరావత్ రవి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో శనివారం పివైఎల్ సమావేశం నల్గొండ నాగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధారావత్ రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా 24 లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింద న్నారు. నీట్ పరీక్ష పత్రాల లీకేజీ మూలంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్ష పత్రాల లీకేజీ పట్ల కనీసం స్పందించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ కనీసం విద్యార్థుల పట్ల ఎటువంటి స్పందన లేకుండా నిర్లక్ష్యం వహించడం సరైనది కాదని అన్నారు. సమావేశంలో పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి మున్నా అశోక్, కోశాధికారి బండి రవి, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కుటుంబాలను పరామర్శించిన మానాల

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గంలోని పలు కాంగ్రెస్ కుటుంబాలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి పరామర్శించారు. బాల్కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వినేష్ భార్య ఆరోగ్య సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం భీమ్‌గల్ మండలం మెండోరా గ్రామంలో కంఠం బాలకృష్ణ,కంఠం భూపతి,అలాగే భీమ్‌గల్ పట్టణంలోని సేవ్వ స్వప్న కుటుంబాన్ని పరామర్శించి,కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొదిరే స్వామి,పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య,బాల్కొండ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మెండోర మండల అధ్యక్షుడు ముత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నోట్ బుక్స్ పంపిణీలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**ఆలేరు, విశాలభారతి:** రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, సుమారు 200 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ ను విప్ బీర్ల అయిలయ్య చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ చదుకునే ఒక్కరికి సహాయం చేస్తే వారు చదువు కుని మరొకరికి సహాయం చేస్తారని తద్వారా సమాజం లో చదువుకునే వారు ఎక్కువ అవుతారని అక్షరాస్యత శాతం పెంచుకోవడం వలన దేశం, రాష్ట్రం కుటుంబాలు బాగుపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం ఎంపీటీసీ బూడిగే పెంటయ్య రేణుక, మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్, ఇంజ నరేష్, తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేత



**బాల్కొండ, విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలం తాళ్ళ రాంపూర్ గ్రామానికి చెందిన బోదాస్ గంగాధర్ ఇటీవలే తాటి చెట్టుపై నుండి పడి మృతిచెందాడు.ఈ విషయాన్ని తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు.అనంతరం వారి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధర్మపురి శ్రీనివాస్‌కు నివాళులు అర్పించిన వేముల

**బాల్కొండ, విశాలభారతి** కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి,రాజ్యసభ సభ్యుడు ధర్మపురి శ్రీనివాస్ శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. ఆయన పార్థివ దేహానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ తో కలిసి మాజి మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ధర్మపురి శ్రీ నివాస్ వేల్పూర్ గ్రామవాసి అని ఆయన మరణం తనకు వ్యక్తి గతంగా బాధను కలిగించిందన్నారు. సామాన్య కార్యకర్త నుండి పీసీసీ అధ్యక్షుడి వరకు ఆయన అంచెలంచెలుగా ఎదిగిన తీరు నేటి రాజకీయాలకు ఆదర్శం అని అన్నారు. రాజకీయ పార్టీలు వేరైనా తన తండ్రి వేముల సురేందర్ రెడ్డికి సన్నిహితులుగా ఉండేవారని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.

# తండ్రుల పేరిట పురస్కారాలతో కుటుంబ వ్యవస్థ బలోపేతం

- పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్
- ఉత్సాహంగా పురస్కార ప్రదానోత్సవం.



**విశాలభారతి, హైదరాబాద్ :**తండ్రుల పేరిట పురస్కారాలు ఇవ్వడం ప్రతిభావంతులకు ప్రోత్సాహం ఇవ్వటమే కాకుండా కుటుంబ వ్యవస్థను కూడా మరింత బలోపేతం చేస్తుందని పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. సమైక్య సాహితీ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ లో జరిగిన విశిష్ట పురస్కార ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గొప్ప వ్యక్తులకు పురస్కారం గొప్ప సంస్కృతి అన్నారు.తమ తండ్రుల పేరిట అయిదుగురు మిత్రులు ఆయా రంగాల్లో అవిరళ కృషి చేస్తున్న దిగ్గజాలకు ఈ పురస్కారాలు అందించడం అభినందనీయమని అన్నారు. తల్లి దండ్రులను , మూలాలను ఎన్నటికీ మరువరాదనే ఆదర్శాన్ని ఈ పురస్కారాలు చాటుతాయని అన్నారు . 2017 నుంచి అందిస్తున్న ఈ పురస్కారాలు రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందాయన్నారు. పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ జి.శ్యాంప్రసాద్ లాల్, మాడిశెట్టి గోపాల్, కేవిఎస్ అనంతాచార్య, రావికంటి శ్రీనివాస్, డాక్టర్ రఘురామన్‌లు వీటిని ప్రదానం చేశారు. శాలువా, మెమెంటోలతో సత్కరించడమే కాకుండా 5116/క్యాష్ అవార్డును ఇచ్చారు. కరీంనగర్‌కు చెందిన కలకుంట్ల సంపత్ కుమారాచార్యుల పేరిట సంగీత పురస్కారాన్ని ఈ సంవత్సరం సంగీత విద్వాంసుడు, తెలుగు రాష్ట్రాలలో వేలాది మందిని గాయకులుగా తీర్చి దిద్దుతున్న సంగీత గురువు రామాచారికి ప్రదానం చేశారు. ఆచార్య రజనీశ్రీ పురస్కారాన్ని ప్రముఖ పేరిణి నృత్య కళాకారుడు ప్రకాశ్‌కు ప్రదానం చేశారు. మాడిశెట్టి మల్లయ్య స్మారక పురస్కారాన్ని ప్రముఖ పాఠ్యపుస్తక రచయిత, ఉత్తమ ఉపాధ్యాయుడు, జాతీయవాది గాజుల రవీందర్‌కు ప్రదానం చేశారు. రావికంటి రామయ్య పురస్కారాన్ని పద్యకవి, అవధాని ముద్దు రాజయ్యకు ప్రదానం చేశారుడాక్టర్ నాగభూషణం స్మారకార్థం పరిశోధన పురస్కారాన్ని తెలంగాణ నవ చరిత్ర పరిశోధకులు ద్యావనపల్లి సత్యనారాయణకు ప్రకటించగా ఆయన ప్రతినిధికి అందజేశారు. ప్రముఖ కవి అన్నవరం దేవేందర్, సాహితీ గౌతమి అధ్యక్షుడు నంది శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు



# అంగన్వాడీ కేంద్రానికి స్పీకర్ బహుకరణ

**పాలకీడు, విశాలభారతి:** నేరేడుచర్ల మండల కేంద్రంలోని పెంచికల్ దిన్నె గ్రామం లో అంగన్వాడి 2 కేంద్రానికి మాజీ సర్పంచ్, క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు శనివారం నాడు స్పీకర్ను అంగన్వాడీ టీచర్ మర్రి సైదమ్మకు అందజేశారు. పిల్లలకు చదువుతోపాటు, ఆటపాటలలో నైపుణ్యం ,స్టేజి ఫియర్ లేకుండా మాట్లాడేందుకు పిల్లలకు ఉపయోగపడుతుందని దానిని సద్వినియోగం చేయాలని కోరారు. కార్యక్రమంలో వల్లం లచ్చయ్య, సుంకర శ్రీరామ్ మూర్తి , అంగన్వాడీ ఆయా గుడిపూడి కౌసల్యలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పీసీసీ పదవి సంపత్ కుమార్‌కి ఇవ్వాలి

- ఎస్సీ సెల్ అధ్యక్షులు భార్గవ్ సైదులు



**పాలకీడు, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి పదవిని డాక్టర్ సంపత్ కుమార్ కి ఇవ్వాలని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పూట్కూరి భార్గవ్ సైదులు అన్నారు. గత మూడేళ్ల నుంచి ఇప్పటివరకు తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ పదవి బాధ్యతలను స్వీకరించిన రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారని, తెలంగాణ పిసిసి ని పార్టీలో మరొకరికి కట్టబెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం విధితమే. ఆయన స్థానంలో రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి పదవిని పార్టీలో అన్ని విధాలకు సమర్ధుడైన మాదిగ సామాజిక వర్గానికి చెందిన దళిత జాతి ముద్దుబిడ్డ ఆయన డాక్టర్ సంపత్ కుమార్ కు ఇవ్వాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలవారు పదోన్నతులు పొందారని దళిత (మాదిగ) సామాజిక వర్గానికి చెందినవారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారికి అన్ని విధాలలా పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే డాక్టర్ సంపత్ కుమార్ కి తెలంగాణ పిసిసి పదవి ఇచ్చి పార్టీలో సముచిత స్థానం కల్పించి పార్టీ అధిష్టానం న్యాయం చేయాలని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పూట్కూరి భార్గవ్ సైదులు కోరారు.



# పౌర హక్కులను పరిరక్షించాలి

- వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు

**సూర్యాపేట, విశాలభారతి:** పౌర హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూర్యాపేట వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు అన్నారు. శనివారం సూర్యాపేట మండల పరిధిలోని ఆరేగూడెం గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు అందరూ కులమతాలకతీతంగా కలిసిమెలిసి ఉండాలని, కుల మత బేధం లేకుండా ఉండాలని కోరారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, బడి ఈడు పిల్లలందరినీ బడిలోకి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జీడి బిక్షం, తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లం స్వాతి రాఘవరెడ్డి, కార్యదర్శి నందు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# డీఎస్‌కు నివాళులు అర్పించిన ఏలేటి అన్నపూర్ణమ్మ

**బాల్కొండ,విశాలభారతి:** గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ మంత్రి డి.శ్రీనివాస్ శనివారం తెల్లవారు జామున కన్నుమూశారు. ఆయన పార్థివదేహానికి ఆర్మూర్ మాజీ ఎమ్మల్యే ఏలేటి అన్నపూర్ణమ్మ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు డి.శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగఢ సానుభూతి తెలియజేశారు. డీఎస్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# గరికపాటి నర్సింహ రావు ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం



**సూర్యాపేట, విశాలభారతి:** తన వాగ్వైభవంతో నవ్వులను పండించడమే కాదు, ఆలోచనలను రగిలించే సంస్కరణ రణ పండితుడు, మహా సహస్రావధాని, ప్రవచన కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావుచే కర్మ సిద్ధాంతంపై ఆధ్యాత్మిక ప్రవచనాలు కార్యక్రమం జిల్లా కేంద్రంలోని స్థానిక రవి మహల్ ఫంక్షన్ హాల్ నందు జూలై 3 వ తేది బుధవారం నాడు సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు జరుగుతుందని నిర్వాహకులు బొమ్మిడి అశోక్ తెలిపారు. శనివారం నాడు రవిమహల్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక వేత్తలు, పట్టణ ప్రముఖులు, సాహిత్య అభిలాషులు ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ప్రవచన కార్యక్రమానికి సమయపాలన పాటించాలని, కార్యక్రమం కచ్చితంగా జూలై 3 వ తేదిన సాయంత్రం 5 గంటలకు ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తూముల ప్రవీణ్, నూకల శైలేందర్, బొడ్డు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి

- ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితుడి వేడుకోలు.
- రైతు రోధిస్తున్న తీరు అక్కడున్న వాళ్లకు కంటతడి పెట్టించింది.

**మరిపెడ, విశాలభారతి:** మేత మేయడానికి వెళ్లిన దుక్కిటెద్దు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని యలిమంచలి తండాలో శుక్రవారం సాయంత్రం జరిగింది. తండా వాసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బానోతు టిక్యా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి సాగులో సాయంగా రెండు దుక్కిటెద్దులున్నాయి. అయితే శుక్రవారం మేత కోసమని మిగతా పశువులతో చేను వద్దకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో సాయంత్రం మేత మేస్తూ ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఉన్న విద్యుత్ తీగకు షాక్ తో చనిపోయింది. ఎద్దు విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు. శనివారం పశు వైద్యాధికారి రమేష్ పంచనామ నిర్వహించగా, విలువైన తన దుక్కిటెద్దు సాగు సమయంలో చనిపోయిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- బాధితుడికి సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డుకి చెందిన వెంకట నరేష్ కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.55 వేల ఆర్థిక సాయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారునికి చెక్కు రూపేణా నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని పేర్కొన్నారు.అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు.ఈ మేరకు వైద్య చికిత్సకి సహకారం అందించిన ఎమ్మెల్యే గాంధీకి లబ్ధిదారుడు వెంకట నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బ్రిక్స్ శ్రీనివాస్, హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# నాలా ఆక్రమణలను ఉపేక్షించం

- ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు
- జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

**శేరిలింగంపల్లి,విశాలభారతి**:వర్షాకాలం నేపథ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి జడ్సీ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. వరద నీరు ప్రవాహానికి కీలకమైన నాలాలు ఎక్కడ ఆక్రమణలకు గురైన ఉపేక్షించవద్దని తక్షణ కూల్చివేతలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగం,పారిశుద్ధ్యం, బయో డైవర్సిటీ విభాగాల అధికారులతో కలిసి చందానగర్ సర్కిల్ పరిధిలో జడ్సీ ఉపేందర్‌రెడ్డి శనివారం విస్తృత పర్యటనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాదాపూర్‌లోని ఏసీ బస్ స్టాప్,హఫీజ్ పేట్ తమ్మిడికుంట చెరువు,కొండాపూర్ ఆర్‌టీఏ కార్యాలయం,కొత్తగూడ అండర్ పాస్,మాదాపూర్ 100 ఫీట్ల రోడ్,అండర్ పాస్,మియాపూర్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు చౌరస్తా, నడిగడ్డ తండా ప్రాంతాలలో పర్యటించి రహదారులపై నీరు నిలుస్తున్న ప్రాంతాలను, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే ఇరుకైన ప్రాంతాలను పరిశీలించారు.తమ్మిడికుంట చెరువు ఔట్ లెట్ వద్ద నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న వ్యర్థాలను తక్షణమే తొలగించాలని కోరారు.నాలాపై ఉన్న ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అండర్ పాస్ లోపల ఉన్న బాక్స్ డ్రైన్లలో నిల్వ ఉన్న ఇసుక, ఇతర వ్యర్థాలను తొలగించి నీరు నిల్వకుండా చూడాలన్నారు.ఎన్ కన్వెన్షన్ రహదారిని మార్కవుట్ చేయాలని,వాహనాల రద్దీని తట్టుకునేలా అవసరాన్ని బట్టి విస్తరించాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వర్షాకాలంలో పలు ప్రాంతాలలో రహదారులపై నీరు నిలుస్తుండటం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నందున నివారణ చర్యలను యుద్ధ ప్రాతిపదిన చేపట్టాలన్నారు. మరింత మెరుగైన రవాణా కోసం రహదారులను సౌకర్యంగా చేసేందుకు అవసరమైన తగు ప్రతిపాదలను సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.ఆయన వెంట ఎస్ఈ శంకర్, ఈఈ రాజు, ఏసీపీ రాజ్ కుమార్, ఈఈ మల్లిఖార్జున్,డాక్టర్ కార్తీక్, డీఈ శ్రవంతి, శ్రీనివాస్ తదితరులున్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**తుర్కయంజాల్, విశాలభారతి :**రైతును లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా, వారి అభ్యున్నతికే ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య అన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో తుర్కయంజాల్ లోని ఎఫ్ ఎస్ సీ ఎస్ లో ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ సర్కార్ అమలు చేస్తున్న రైతు భరోసా పథకంపై సభ్యుల సూచనలు, సలహాలను సత్తయ్య అడిగి తెలుసుకున్నారు. రైతుల సూచనలను తీర్మానించి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు కొత్తకుర్మ సత్తయ్య తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను రైతులు అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ధాత్రిదేవి, సంఘ ఉపాధ్యక్షులు కొత్త రాంరెడ్డి , డైరెక్టర్లు సామ సంజీవరెడ్డి, వంగేటి లక్ష్మా రెడ్డి, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, చెక్క లక్మమ్మ, సంఘ సెక్రెటరీ వై.రాందాస్, సీనియర్ నాయకులు, సంఘ సభ్యులు కందాడ లక్ష్మారెడ్డి, జి.వి. స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

- గౌలిదొడ్డి,కేశవ నగర్ లో సమస్యలపై గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి,కేశవ నగర్ బస్తీ వాసులతో కలిసి శుక్రవారం పాదయాత్ర చేశారు. ఈ మేరకు స్థానికులను నుంచి సమస్యలు అడిగి తెలుసుకునెలకొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకునేలా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. తమ బస్తీలో మిగిలిన సీసీ రోడ్లు,భుగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను,మంచినీటి పైపులైన్లు, విద్యుత్ స్తంభాలు, స్మశాన వాటిక అభివృద్ధి, తదితర సమస్యలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.దీంతో కార్పొరేటర్ తక్షణమే స్పందించి అక్కడే ఉన్న జీహెచ్ఎంసీ అధికారులకు వాటిని నోట్ చేసుకొని వీలైనంత త్వరగా అందుకు అవసరమైన నిధులు కేటాయించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌలికవసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీకి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అధికారులను కోరారు.అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని స్థానికులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,కిషన్ గౌలి,సీనియర్ నాయుకులు బిక్షపతి, ఈశ్వర్, సునీల్,కృష్ణ, నర్సింగ్ నాయక్, శేఖర్, మన్నే రమేష్,సురేష్,మహేష్, సురేష్,బాలకృష్ణ,కిరణ్, శ్రీకాంత్,ప్రసాద్,బాబు,మేష, రాజు, జి.హెచ్.ఎం.సి అధికారులు, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# సర్వమత సమ ప్రాధాన్యతే లక్ష్యంగా పనిచేస్తాం

- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో సర్వమత సమప్రాయాన్నితకు కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప బ్లాక్ 33 వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన క్రీస్తు సంఘం చర్చ్ ను శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం పాస్టర్ వందన్ కుమార్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. క్రైస్తవుల సంక్షేమం,అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఆ కరుణామయుడు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.తర్వాత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ వందన్ కుమార్,మెషిక్,మూర్తి, చిట్టిబాబు,సతీష్,జమ్మయ్య, మహేష్,జయమ్మ,రాజు, రామకృష్ణ,రాజు,ఆనంద్, శ్రీరాములు,ధీరజ్,సందీప్, వినయ్,తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిష్కరించండి

- **ఇతర కారణాలతో ధరణి దరఖాస్తులు రిజెక్ట్ చేయొద్దు**
- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి విశాల భారతి:** జిల్లాలో వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అంశంపై శనివారం సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి దరఖాస్తులన్నీ వేగంగా పరిష్కారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా తహసీల్దార్, ఆర్డివో, అదనపు కలెక్టర్ రెవెన్యూ, కలెక్టర్ వివిధ దశల్లో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను అనవసర కారణాలతో రిజెక్ట్ చేయకుండా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. రాబోయే వారం రోజులు అందరూ తహసీల్దార్లు రోజుకు 100 చొప్పున దరఖాస్తులు పరిష్కారం చేయాలన్నారు. దరఖాస్తుల్లో ఎక్కువ భాగం పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్, టీఎల్ 33, డేటా కరెక్షన్ వంటి సులువుగా పరిష్కరించగలవే ఉన్నాయని, వాటిని వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఓ భాను ప్రకాష్, ఆర్డివో పద్మావతి, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# కౌన్సిల్ సమావేశానికి.. పలువురు కౌన్సిలర్లు డుమ్మా

- **ఎజెండా అంశాలను సాదాసీదాగా చర్చ..**
- **నామమాత్రంగా సాగిన సమావేశం**

**వనపర్తి విశాల భారతి:** గడచిన ఆరు నెలల తర్వాత ఎట్టకేలకు కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి శనివారం నిర్వహించారు. సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చలు జరపాలని భావించిన 33 మంది కౌన్సిలర్లు గాను 20 మంది మాత్రమే కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు. బోలెడు ఆశలతో సమావేశం జరుగుతుందని భావించిన పుర ప్రజలు జరిగిన కౌన్సిల్ సమావేశం నామమాత్రంగా సాగింది. ప్రధాన ఎజెండా అంశాలను చర్చించకుండానే మూడు గంటలకు వ్యవధిలో సమావేశాన్ని ముగించారు. నిర్వహించిన సమావేశంలో ఆశించిన ప్రశ్నలు ఉత్పన్నం కాలేదని పలువురు కౌన్సిలర్లు గుసగుసలు వినిపించాయి. కొత్త కౌన్సిల్ పాలకవర్గం కొలువుదీరిన మొదటిసారి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విపక్షం, ప్రతిపక్షం మధ్య అభివృద్ధిపై పోటాపోటీగా చర్చలు సాగుతుందని భావించిన ఫలించని ఆశలుగా సాగిన కౌన్సిల్ సమావేశం.

**కౌన్సిల్ లో చర్చించిన 52 ఎజెండా అంశాలు:**

మున్సిపాలిటీకి రావలసిన ఆదాయ వనరుల్లో భాగంగా కౌన్సిల్ సభ్యులు పలువురు చైర్మన్ పుట్టపాకల మహేష్ ను, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ దృష్టికి తీసుకొచ్చారు. వారు స్పందిస్తూ మీరు లేవనెత్తిన అంశాలపై దృష్టి సారిస్తామని అన్నారు. ట్రేడ్ లైసెన్సులు, నల్ల బిల్లులు, టై బజార్ వేలం, జంతువధశాల, పశువుల సంత, మటన్, చేపల, చికెన్ వ్యర్థాలపై, ఫ్లెక్సీల ఏర్పాటుపై వచ్చే రుసుము, సులాబ్ కాంప్లెక్స్ ఏర్పాటు, సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం కోసం కౌన్సిల్ లో ప్రధాన చర్చగా సాగింది. ఇలానే సాదాసీదా సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తే అభివృద్ధి కోసం పాటుపడేది ఎవరని విమర్శలు వెలుగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం నుంచి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వరప్రసాద్ నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నందుకు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానంతో ఆయనను సరెండర్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. వచ్చే సమావేశంలోనైనా మొక్కుబడిగా కాకుండా సమావేశంలో ఇస్తారన్నదానిపై వేచి చూడాలి. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, డిఈ పద్మావతి, ఏఈ సాయికిరణ్, ఉమా మహేశ్వర్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.




# చెట్టును ఢీ కొట్టిన స్కూల్ బస్

- **డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం**
- **డ్రైవర్ మద్యం సేవించి బస్సు నడిపినట్లు అనుమానాలు**

**వనపర్తి, విశాల భారతి::** విద్యా సంవత్సరం మొదలైన కొన్ని రోజులకే నిర్లక్ష్య నీడల్లో స్కూల్ బస్ డ్రైవర్ మద్యం మత్తులో బస్సు నడుపుతూ చెట్టును ఢీకొట్టిన సంఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి వివరాల ప్రకారం... అనూస్ పాఠశాల బస్సు సాయంత్రం రాజనగరం శివారులో అతివేగం వల్ల అదుపుతప్పి చెట్లును ఢీ కొట్టింది. జరిగిన సంఘటన స్థలం నుంచి సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించడం జరిగిందన్నారు. స్కూల్ బస్సు లో 20 మంది విద్యార్థులు ప్రయాణిస్తున్నంగా జరిగినట్లు తెలిసిందన్నారు. నలుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయాన్ని, వెంటనే వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ని అదుపులోకి తీసుకున్నామని, బస్సు డ్రైవర్ మద్యం సేవించినట్లు అనుమానాలు వ్యక్తమవడంతో డాక్టర్లు నమూనాల స్వీకరించారు. నమూనాల ఆధారంగా డ్రైవర్ పై, స్కూల్ యజమానంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం స్కూల్ యజమానంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా విద్యాశాఖ అధికారులు, పోలీసు అధికారులు, మోటార్ వెహికల్స్ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి ఫిట్ నెస్ లేని బస్సులను రోడ్డుపై రాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి

- **జిల్లెల చిన్నారెడ్డి**

**వనపర్తి, విశాల భారతి:** జిల్లా ఏర్పడ్డాక మొదటి జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం వనపర్తి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపినందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నా రెడ్డి కొనియాడారు. శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన చివరి సర్వ సభ్య సమావేశానికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. చిన్నా రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం, సత్వర అభివృద్ధి కోసం చిన్న జిల్లాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అందులో భాగంగానే వనపర్తి జిల్లాగా 2016లో ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము విద్య, వైద్యం వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసేందుకు కార్యాచరణ ప్రారంభమైందని, రెండో దశలో మరిన్ని పోస్టులు భర్తీ చేసి విద్యా శాఖను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం టాటా కన్సల్టెన్సీ తో ఒప్పందం చేసుకుని నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేస్తుందన్నారు. అదేవిధంగా వైద్యశాఖ పై ప్రత్యేక దృష్టి సారించి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు, సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు రిజర్వాయర్ కింద ఉన్న ప్రతి నిర్ధారిత ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ.. సమావేశము చాలా హుందాగా నిర్వహించారని అభినందించారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలను అన్ని జిల్లా అధికారులు, జిల్లా యంత్రాంగం నోట్ చేసుకోవడం జరిగిందని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్ లోక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా మొదటి జిల్లా పరిషత్ కార్యవర్గానికి చైర్ పర్సన్ గా తనకు మొదటి అవకాశం రావడం పై సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా వనపర్తి జిల్లాకు అభివృద్ధి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేశానని అందుకు కార్యవర్గ సభ్యులు, జిల్లా అధికారులు ఎంతో సహకారం అందించారని అందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, వైస్ చైర్ పర్సన్ వామన్ గౌడ్, జడ్పి సి. ఈ. ఓ యాదయ్య, కార్యవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

**విశాలభారతి,ధమ్మాయిగూడ :** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అర్జీకే కాలనీలో శనివారం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి చేసిన మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ మహిళాలు స్వశక్తి తో ఆర్థికంగా ఎదగాలని ఎస్సి కార్పొరేషన్ మరియు ప్రో ఫ్యాషన్ అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో థమ్మాయిగూడ మున్సిపాలిటీ రెండోవ వార్డుకు చెందిన 40 మంది మహిళలకు దాదాపు 3 నెలలు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి ఈరోజు ఉచితంగా కుట్టుమిషన్ లను పంపిణి చేయడం జరిగింది అని అన్నారు.ఇప్పటికే మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అని గుర్తుచేశారు.ఈ సంధర్భంగా కౌన్సలర్ నాగాయపల్లి సుజాత శ్రీనివాస్ మాట్లాడుతూ అర్జీకే కాలనీలోని మహిళలకు మూడు నెలలు ట్రైనింగ్ ఇచ్చి మరి ఉచితంగా కుట్టు మిషన్లు అందజేసిన అభయ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.మేడ్చల్ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి నేను ఉన్న అంటూ ముందు ఉండి నడిపే మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.మహిళలు ఇంట్లో కలిగా ఉండకుండా ఏదో పని చేసుకోవాలి అని ఆలోచన ఉన్నవారికి ఈ అభయ ఫౌండేషన్ ఎంతో ఉపయోగపడుతుంది అని అన్నారు.అనంతరం మహిళలకు ట్రైనింగ్ సర్టిఫికెట్లు,మిషన్లు అందజేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ ప్రణిత శ్రీకాంత్ గౌడ్, వైస్ చైర్మన్ NGO సంస్థ సభ్యలు మరియు పార్టీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,కౌన్సిలర్లు,నాను నాయక్,కొత్త హేమలత శ్రీనివాస్ గౌడ్,మంగళ పూరి వెంకటేష్,సురేఖ భాస్కర్ గౌడ్,హరి గౌడ్,శ్రీహరి గౌడ్,మాజీ ఎంపిటిసి కొత్త శ్రీనివాస్ గౌడ్,నాయకులు అబ్దుల్ మజీద్,సందీప్ కుమార్,ఎం డి మోయిన్,గౌతమ్,నరేష్ కుమార్ మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామంలో అలరించిన నృత్య కళారూపాలు

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ఒడిసి,భరతనాట్యం నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. బెంగళూరు నందికి చెందిన భరతనాట్య గురువర్యులు ప్రతిభ రామస్వామి వారి శిష్య బృందం ప్రదర్శించిన కళారూపాలు అందులో భాగంగా భరతనాట్య ప్రదర్శన,ఆనంద నర్తన గణపతిమ్,త్రిమూర్తి అంజలి, నటన వాడినల్,దేవీస్తుతి, మహాదేవ కాంచీపురాధీశ్వర, సప్త స్వర,వర్ణం తదితర అంశాలను అవంతిక, ధన్య, పూజ, సంజన,శ్రావ్య లు ప్రదర్శించి మెప్పించారు. కోల్కతా నుడి విచ్చేసిన ఒడిసి నృత్య కళాకారిణి ఆత్రేయీ దత్త,ఒడిసి నృత్య ప్రదర్శనలో మంగళాచరణ్, మధురాష్టకం, మోక్ష అంశాలను ప్రదర్శించి మెప్పించారు.



# ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్**
- **రాష్ట్ర భూపరిపాలనా విభాగం ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర భూపరిపాలనా విభాగం ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లకు సూచించారు. శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై రాష్ట్ర భూపరిపాలనా విభాగం ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భూపరిపాలనా విభాగం ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం పై సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను రానున్న 10 రోజులలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్ర స్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ల బదిలీల నేపథ్యంలో కొంత నెమ్మదించిన ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పెండింగ్ దరఖాస్తులను 10 రోజుల వ్యవధిలో పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో దరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ, రికార్డుల పరిశీలన పూర్తవుతున్న నేపథ్యంలో సంబంధిత దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ డిస్పోస్ చేయాలని అన్నారు. ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సెషన్, మ్యూటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతుల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థ ఏర్పాటుకు అనుకూలంగా 20 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని అన్నారు.

**రంగారెడ్డి జిల్లా లో దాఖలైన 3779 దరఖాస్తులను పరిష్కరించాం**

*** జిల్లా కలెక్టర్ శశాంక**

రెండు వారాలలో ధరణిలో వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన 3779 దరఖాస్తులను పరిష్కరించామని, మిగిలిన దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని సంబంధిత ఆర్డీఓలకు, తహసీల్దార్లకు సూచించినట్లు తెలిపారు. చేవెళ్ళ, మొయినాబాద్, యాచారం, కందుకూరు, మంచాల్, మహేశ్వరం మండలాల్లో ఎక్కువగా పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. సంబంధిత మండలాల అధికారులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి, ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లో లేకుండా అన్నింటినీ పరిష్కరిస్తామని వివరించారు. అపరిష్కృతంగా ఉన్న ధరణి దరఖాస్తులను, ఆర్డీఓ, తహసీల్దార్ లాగిన్లలోని పెండింగ్ దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలిస్తూ క్లియర్ చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) భూపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడుపవద్దు

- **ఇబ్రహీంపట్నం లో ఏడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు**
- **వెల్లడించిన ట్రాఫిక్ ఎస్ఐ జెల్ల సాయినాథ్**



**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:** వాహన డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడుపరాదని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఎస్ఐ జెల్ల సాయినాథ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శాస్త్ర గార్డెన్ వద్ద శనివారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఏడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. వాహనదారులు వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు తప్పని సరిగా వెంట ఉంచుకోవాలని, డ్రైవర్‌లకు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గచ్చిబౌలి కార్పోరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నియమితులైన ఉపేందర్ రెడ్డిని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డితో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా,గౌలిదొడ్డి, కేశవ నగర్, గోపనపల్లి, నల్లగండ్ల హుడా కాలనీ లో భూగర్భడ్రైనేజీ ,సీసీ రోడ్డు, మంచి నీళ్లు,విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే ఖజాగూడలోని సాయి ఐశ్వర్య కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం, ప్రహారీ గోడ,కేశవా నగర్ కాలనీ లో స్మశాన వాటిక అభివృద్ధి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలోబిజెపి సీనియర్ నాయకులు రాధాకృష్ణ యాదవ్, ర్రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్ గారు,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్,శేఖర్,రాజు, శ్రీను,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ పార్టీకి షాక్


- **బోడుప్పల్ మేయర్ పై నెగ్గిన అవిశ్వాసం.**
- **మేయర్ అభ్యర్థిగా తోటకూర అజయ్ యాదవ్**

**బోడుప్పల్,విశాలభారతి :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో మేయర్ సామల బుచ్చిరెడ్డి. డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ గౌడ్ ల పై అసమతి వర్గం పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. నగర పాలక సంస్థలో 28 మంది కార్పొరేటర్లు ఉన్నారు. శనివారం ఓటింగ్ నిర్వహించగా 22 మంది కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. మిగిలిన సభ్యులు హాజరు కాలేదు. ఈ సందర్భంగా మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి కోసం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతుంది అన్నారు. నూతన మేయర్ గా కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్ ను తమ మేయర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. డిప్యూటీ మేయర్ పేరు త్వరలోనే ప్రకటించనున్నారు.

# భారతీయుడుతో వెట్టైయన్



యూనివర్శల్ స్టార్ కమల్ హాసన్ జులై 12న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఇండియన్ 2 సినిమాను లైకా ప్రొడక్షన్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మించారు. అయిదు సంవత్సరాలుగా ప్రేక్షకులు ఇండియన్ 2 కోసం ఎదురు చూస్తున్నారు. తెలుగు లో భారతీయుడు 2 టైటిల్ తో రాబోతున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. దేశ వ్యాప్తంగా చిత్ర యూనిట్ సభ్యులు ముఖ్యంగా కమల్ హాసన్, సిద్దార్థ్, శంకర్ లు చక్కర్లు కొడుతో ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్న విషయం తెల్సిందే. ప్రమోషన్ లో భాగంగా లైకా ప్రొడక్షన్స్ వారు ఈ ఫోటోను సోషల్ మీడియా ద్వారా షేర్ చేయడం జరిగింది. భారతీయుడు 2 స్టార్ సేనాపతితో వెట్టైయన్ స్టార్ రజినీకాంత్ కలిసిన ఈ ఫోటో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇండియన్ 2 మరియు వెట్టైయన్ సినిమాలను లైకా ప్రొడక్షన్స్ వారు నిర్మిస్తున్న విషయం తెల్సిందే. అందుకే లైకా ప్రొడక్షన్స్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సుందర్ రాజన్ ఇద్దరు సూపర్ స్టార్స్ తో కలిసి ఫోటో దిగాడు. ఇద్దరు బిగ్గెస్ట్ స్టార్స్ ను ఒకే ఫ్రేమ్ లో చూడటంతో ప్రేక్షకులు మరియు ఫ్యాన్స్ సర్‌ప్రైజ్ అవుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# జెట్ ఫైటర్ అవ్వాలనుకున్న దిశా పటానీ

ఫిట్ నెస్ ఫ్రీక్ దిశా పటానీ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు బాలీవుడ్.. టాలీవుడ్..కో లీవుడ్ అంటూ మూడు భాషల్ని దున్నేస్తుంది. ఇటీవలే `కల్కి 2898` తో పాన్ ఇండియా వరల్డ్ లోకి అడుగు పెట్టింది. అమ్మడికి తొలి పాన్ ఇండియా సినిమా మంచి ఐటెంటిటీని తెచ్చి పెట్టింది. తదుపరి `కంగువా`తోనే అలరించడానికి రెడీ అవుతోంది. ఇందులో సూర్య సరసన నటించడంతో! సౌత్ లో దిశ రేంజ్ మారిపోతుంది? అన్న అంచనాలు ఏర్పడుతున్నాయి. అటు బాలీవుడ్ లో సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. కెరీర్ పరంగా ఎలాంటి ఢోకా లేదు. మునుపటి కంటే రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుంది. అయితే సినిమాల్లోకి రావడం వల్ల తన డ్రీమ్ ని మాత్రం త్యాగం చేయాల్సి వచ్చిందని తెలిపింది. సినిమాల్లో నటించాలని ఎప్పుడూ అనుకోలేదుట. అనుకోకుండా ఈ రంగం వైపు వచ్చినట్లు తెలిసింది. ఇంట్లో అంతా ప్రభుత్వ ఉద్యోగులు అట. తండ్రి పోలీస్ అధికారి కాగా, తల్లి హెల్త్ డిపార్ట్ మెంట్ ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తున్నారుట. ఇక బ్రదర్ లెఫ్ట్ నెంట్ కల్నల్. అతడి స్ఫూర్తితోనే దిశ కూడా దేశ సేవలో భాగమవ్వాలనుకుందిట. దీనిలో భాగంగా ఆర్మీలో ఫైటర్ జెట్ లను నడిపే పైలెట్ అవ్వాలనుకుందిట. అందుకు అవసరమైన శిక్షణ కూడా తీసుకుందిట. అలాగే రాత పరీక్షకు సంబంధించి సన్నధం కూడా అయిందిట. కానీ కెరీర్ తాను అనుకు న్నట్లు జరగకపోవడంతో నటిగా మారాల్సి వచ్చిందని తెలిపింది. తానంత ఫిట్ గా ఉండటానికి కారణంగా చిన్నప్పటి నుంచి ఉన్న క్రమ శిక్షణ కారణం అంటోంది. క్రమం తప్పకుండా ఫిటెనెస్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవడంతోనే దేశం మీద కూడా ప్రేమ పెరిగిందిట. అలా పుట్టిన ఆలోచన ఫైటర్ జెట్. కానీ నటి అవ్వడంతో ఆ డ్రీమ్ ని త్యాగం చేయాల్సి వచ్చిందని తెలిపింది.

# ప్రధాని మోదీ కి వరలక్ష్మి పెళ్లి ఆహ్వానం!




నటి వరలక్ష్మి శరత్ కుమార్ నెల రోజులుగా పెళ్లి పనుల్లో బిజీ బిజీగా గడుపుతోన్న సంగతి తెలిసిందే. స్వయంగా తానే పెళ్లి కార్డులను పంపిణీ చేస్తోంది. ఇప్పటికే టాలీవుడ్ సెలబ్రిటీలందర్నీ కవర్ చేసింది. స్టార్ హీరోలు, డైరెక్టర్లు, నిర్మాతలు అందర్నీ కలిసి స్వయంగా కార్డులు అందజేసింది. తప్పకుండా రిసెప్షన్ కు రావాలని ఆహ్వానించింది. ఆ ఫోటోలు నెట్టింట వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఇంత వరకూ ఏ నటి కూడా ఇలా స్వయంగా హాజరై కార్డులు పంపిణీ చేసింది లేదు. అందులో టాలీవుడ్ లోనూ అందర్నీ కవర్ చేసి ఇవ్వడం అన్నది వరలక్ష్మి ప్రత్యేకతే అనే చెప్పాలి. మరోవైపు కుమార్తె కోసం తండ్రి శరత్ కుమార్ కూడా చెన్నైలో ఉండి తాను చేయాల్సిన పనులన్నీ చేస్తున్నారు. కోలీవుడ్ ఇండస్ట్రీని ఆయన కవర్ చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యమైన వారందరికీ స్వయంగా ఆయనే వెడ్డింగ్ కార్డులు అందజేసారు. తాజాగా వరలక్ష్మి శరత్ కుమార్ కుటుంబ సభ్యులు ఏకంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీని కూడా కలిసి ఆహ్వాన పత్రిక అందజేసారు. వధువు వరలక్ష్మివరుడు నికోలయ్ సచ్ దేవ్, శరత్ కుమార్, రాధిక నలుగురు మోదీని కలిసి కార్డు అందించారు. అయితే ప్రధాని అంత బిజీ షెడ్యూల్ లోనూ వాళ్లకు సమయం ఇవ్వడంతో కుటుంబ సభ్యులంతా సంతోషం వ్యక్తం చేసారు. మోదీకి ధన్యవాదాలు తెలియజేసారు. మొత్తానికి వరలక్ష్మి పెళ్లి కార్డు చాలా రాష్ట్రాలకు చేరినట్లే కనిపిస్తుంది. వివాహం జులై 2న థాయ్ లాండ్ లో జరుగుతుంది. ఆవేడుకకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు, స్నేహితులు హాజరవ్వనున్నారు. అటుపై సెలబ్రిటీలందరికీ కోసం చెన్నైలో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేసారు. ఆ వేడుకకు టాలీవుడ్ సెలబ్రిటీలు హాజరయ్యే అవకాశం ఉంది.

# యాక్షన్‌తో రఫ్ఫాడిస్తుంది

ఇటీవలే 'అరణ్మనై-2' (తెలుగులో 'బాక్') చిత్రంలో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది అగ్ర కథానాయిక తమన్నా. కథాంశాల ఎంపికలో కొత్తదనానికి పెద్దపీట వేస్తూ కెరీర్‌లో దూసుకుపోతుందీ భామ. తాజా తెలుగు చిత్రం 'ఓదెల-2'లో ఈ అమ్మడు యాక్షన్ విన్యాసాలతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నది. అశోక్‌తేజ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్ నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో కీలకమైన యాక్షన్ ఎపిసోడ్స్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ సన్నివేశాల కోసం తమ న్నా ప్రత్యేక శిక్షణ తీసుకుందని, ఆమెలోని ఇంటెన్స్ యాక్షన్ కోణాన్ని ఆవిష్కరించే చిత్రమవుతుందని దర్శకుడు తెలిపారు. 'ఓదెల' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కిస్తున్న ఈ సినిమా యాక్షన్, థ్రిల్లింగ్ అంశాలతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుందని నిర్మాతలు తెలిపారు. హెబ్బాపటేల్, వశిష్ట ఎన్ సింహ, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్ ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాత: డి.మధు, దర్శకత్వం: అశోక్‌తేజ.




# "కూర్మనాయకి" ప్రాజెక్ట్‌లోకి శివాజీ



టాలీవుడ్ లో తెరకెక్కుతున్న మరో భారీ సోషియో ఫాంటసీ మూవీ "కూర్మనాయకి". ఈ చిత్రాన్ని ఎంఎం క్రియేషన్స్, కాలభైరవ ప్రొడక్షన్స్ తో కలిసి రోషన్ ప్రొడక్షన్స్ బ్యానర్ లో కె విజితా రావ్ నిర్మిస్తున్నారు. స్నిగ్ధ మణికాంత్ రెడ్డి, పూజ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇండియన్ స్క్రీన్ మీద ఇప్పటిదాకా రానటువంటి కథా కథనాలతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు హర్షవర్ధన్ కడియాల. వరలక్ష్మీ శరత్ కుమార్, సాయి కుమార్, అతిరారాజ్, వీటీవీ గణేష్ కీ రోల్స్ లో నటిస్తున్న ఈ చిత్రంలో టాలెంటెడ్ యాక్టర్ శివాజీ ఓ ప్రధాన పాత్రను పోషించనున్నారు. ఈ రోజు శివాజీ బర్త్ డే సందర్భంగా ఆయనను పుట్టినరోజు విశెస్ తో ప్రాజెక్ట్ లోకి వెల్కమ్ చేస్తూ స్పెషల్ వీడియో రిలీజ్ చేసింది కూర్మనాయకి టీమ్. శివాజీ ఈ చిత్రంలో పవర్ ఫుల్ రోల్ చేస్తున్నట్లు ఈ వీడియో ద్వారా తెలుస్తోంది.

# 'రౌతు కా రాజ్' స్ట్రీమింగ్




ఇండియాలో అతి పెద్దదైన ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5. ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు సరికొత్త ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించటంలో తన ప్రత్యేకతను జీ 5 నిరూపించుకుంటేనే ఉంది. అందులో భాగంగా డైరెక్ట్ డిజిటల్ ఫిల్మ్ 'రౌతు కా రాజ్' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. ఈ థ్రిల్లింగ్ మిస్టరీ ఫిల్మ్‌ను ఆనంద్ సురాపూర్ దర్శకత్వంలో జీ స్టూడియోస్, ఫాట్ ఫిష్ రికార్డ్స్ నిర్మించాయి. బాలీవుడ్ విలక్షణ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ ఇందులో సమర్ధవంతమైన పోలీస్ ఆఫీసర్ దీపక్ నేగి పాత్రలో నటించారు. ఉత్తరాఖండ్ లోని రౌతు కీ బేలి అనే పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో రాజేష్ కుమార్, అతుల్ తివారీ, నారాయణి శాస్త్రి కీలక పాత్రలు పోషించారు. గత ఏడాది జీ5లో విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న హడ్డీ తర్వాత జీ5, జీ స్టూడియోస్, నవాజుద్దీన్ సిద్ధిఖీ కలయికలో వస్తున్న చిత్రం కావడంతో 'రౌతు కా రాజ్' భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పదిహేనేళ్లుగా ఒక హత్య వంటి పెద్ద నేరం జరగని ఒక పట్టణంలోని అంధుల పాఠశాలలో వార్డెన్ అనుమానాస్పద మరణిస్తాడు. అతన్ని ఎవరు.. ఎందుకు చంపారనే పాయింట్ మీద రౌతు కా రాజ్ సినిమాను రూపొందించారు. ఆ ప్రాంతానికి చెందిన పోలీస్ స్టేషన్‌లోని స్టేషన్ హెడ్ ఆఫీసర్ దీపక్ నేగి (నవాజుద్దీన్ సిద్ధిఖీ), స్టేషన్‌లోని ఇన్‌స్పెక్టర్ డిమ్రి (రాజేష్ కుమార్)తో కలిసి కేసుని ఛేదించటానికి రంగంలోకి దిగుతాడు. సినిమాలోని ప్రధాన పాత్రల మధ్య చక్కటి హాస్యం కలగలిసిన సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కించారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.